# విశ్వంవాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY

SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 07 సంచిక : 331 అమలాపురం ఎడిటర్ :కె. సునీల్‌కుమార్ మంగళవారం 30 జూలై 2024 పేజీలు : 12 వెల : 2/-







## ప్రశాంత్ కిశోర్ పార్టీ రెడీ !



**న్యూఢిల్లీ, విశ్వంవాయిస్ న్యూస్ :** ప్రశాంత్ కిశోర్ అలియాస్ పీకే రాజకీయ వ్యూహకర్త అవతార్ నుంచి పూర్తి స్థాయి రాజకీయ నాయకుడి అవతారానికి సిద్ధమైపోయారు. పశాంత్ కిశోర్ అలియాస్ పీకే రాజకీయ వ్యూహకర్త అవతార్ నుంచి పూర్తి స్థాయి రాజకీయ నాయకుడి అవతారానికి సిద్ధమైపోయారు. ఆయన కొత్త పార్టీ స్థాపనకు రెడీ అయిపోయారు. మరో రెండు నెలలలో ప్రశాంత్ కిశోర్ కొత్త పార్టీ స్థాపన జరగనుంది. ఈ విషయాన్ని ప్రశాంత్ కిశోర్ ప్రకటించారు. తాను ప్రస్తుతం నడుపుతున్న జన్ సురాజ్ అనే సామాజిక సంస్థ పేరునే కొత్త పార్టీకి మారుస్తూ రాజకీయ ప్రస్థానానికి శ్రీకారం చుడుతున్నట్లుగా వెల్లడించారు. అక్టోబర్ 2 గాంధీ జయంతి నాడు జన్ సురాజ్ ని రాజకీయ పార్టీగా మారుస్తూ మిగతా 2లో..

## నిర్మలాపై రాహుల్ విమర్శలు



### పోస్టర్ పట్టుకున్న రాహుల్.. తలపట్టుకున్న నిర్మలమ్మ!

**న్యూఢిల్లీ, విశ్వంవాయిస్ న్యూస్ :** గత కొంతకాలంగా కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ ఫుల్ దూకుడుమీద కనిపిస్తున్న సంగతి తెలిసిందే. గతంలో మొద్దబ్బాయిగా విమర్శలు ఎదుర్కొన్న రాహుల్.. పార్లమెంట్ లో అధికారపక్షాన్ని అల్లల్లాడిస్తున్నారనే స్థాయికి చేరుకున్నారని అంటున్నారు. ఈ సమయంలో తాజాగా ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ పై రాహుల్ గాంధీ మండి పడ్డారు. అవును గతకొంతకాలంగా ఫుల్ ఫామ్‌లో మిగతా 2లో..

## త్వరలో రాజముద్రతో

# పాస్ పుస్తకాలు





### రెవెన్యూ శాఖపై సీఎం చంద్రబాబు కీలక నిర్ణయాలు

వలంటీర్లను ఏం చేద్దాం..

వేతనం ఇస్తున్నారు!

కూటమి సర్కారు తలకిందులు!

**జగన్ బొమ్మల వల్ల రూ.700 కోట్ల వృథా..!!**

**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** రెవెన్యూ స్టాంపులు రిజిస్ట్రేషన్లపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర సచివాలయంలో సోమవారం నాడు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షలో ముఖ్యమంత్రి కీలక నిర్ణయాలు తీసుకున్నారు. త్వరలో రాజముద్రతో పాసు పుస్తకాలు త్వరలో రాజముద్రతో భూ యజమానులకు పట్టాదారు పాసు పుస్తకాలు ఇవ్వాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్ణయం తీసుకున్నారు. ప్రజల పాసు పుస్తకాలపై మాజీ సీఎం జగన్ తన బొమ్మల కోసం రూ.15 కోట్లు ఖర్చుచేశారు. ఎన్నికల్లో హామీ ఇచ్చినట్లు, ప్రజల కోరిక మేరకు రాజముద్రతో కొత్త పాసుపుస్తకాలు ఇచ్చేందుకు సీఎం చంద్రబాబు నిర్ణయం తీసుకున్నారు. ఈ సందర్భంగా రాజముద్రతో ఉన్న పుస్తకాన్ని ముఖ్యమంత్రికి అధికారులు చూపించారు. క్యూ ఆర్ కోడ్ స్కాన్ చేస్తే ఆస్తి వివరాలు, ఆ ఆస్తి అడ్రస్ వద్దకు తీసుకువెళ్లే మ్యాప్ కూడా వచ్చేలా అధికారులు ఏర్పాటు చేశారు. రీ సర్వే పేరుతో పొలాల సర్వేకి వైసీపీ ప్రభుత్వం భారీగా నిధులు ఖర్చు మిగతా 2లో..

## కూటమిలో ముచ్చటగా అనుబంధం

# అన్నదమ్ములు

### పవన్-లోకేష్‌ల బంధంపై ప్రశంసలు



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్** టీడీపీ కూటమిలో పొరపొచ్చాలు వస్తాయని అనుకునే వారికి ఎప్పటి కపుడు నిరాశను కలుగ చేసే పరిణా మాలు ఉంటు న్నాయి. చంద్రబాబు పట్ల అపారమైన గౌరవాభిమా నాలు పవన్ చూపిస్తు న్నారు. పవన్‌కి సైతం సరైన స్థానం కల్పిస్తూ ప్రోటోకాల్ విషయంలో తన తరువాత స్థానం ఇస్తూ చంద్రబాబు కూడా ముందుకు సాగుతున్నారు. ఇక మిగతా 2లో..



## కొత్తపేటలో కొత్త 4 టాక్స్

## టోల్ గేట్స్ ఉండవ్!



**న్యూఢిల్లీ, విశ్వంవాయిస్ న్యూస్ :** టోల్ గేట్స్ వద్ద వేచి ఉండే విషయాల్లో ప్రధానంగా పండుగ సమయాల్లో తెలంగాణ-ఏపీ బోర్డర్ లో చాలా మందికి చాలా (చేదు) అనుభవాలే ఉన్నాయని అంటారు. గతంలో టోల్ గేట్స్ వద్ద చాలా సేపు మిగతా 2లో..

## జగన్‌పై నాగబాబు చురకలు




**అమరావతి, విశ్వంవాయిస్‌న్యూస్ :** జనసేన నేత కొణిదెల నాగబాబు 'ఎక్స్' వేదికగా చేసే పోస్ట్ లు నెట్టింట తీవ్ర చర్చనీయాంశం అవుతుంటాయనే సంగతి తెలిసిందే. అందులో కొన్ని ప్రజలను ఆలోచిం పజేసేవిగా ఉంటే.. మరికొన్ని మాత్రం బౌన్స్ బ్యాక్ అవుతుంటాయని అంటుంటారు. ఇక ప్రధానంగా వైసీపీ మీద, జగన్ పైనా చేసే మిగతా 2లో..

## టీ-టీడీపీ అధ్యక్షుడిగా అరవింద్



**హైదరాబాద్, విశ్వంవాయిస్ న్యూస్ :** ఏపీలో ఎంత బలంగా ఉందో చెప్పలేం కానీ.. తెలంగాణలో మాత్రం టీడీపీ ప్రజల గుండెల్లో ఉందని అంటారు. దీనికి ఓ కారణం ఉంది. తెలంగాణలో అత్యధికంగా ఉన్న బీసీ జనాభాకు గుర్తింపును, పదవులను ఇచ్చింది తెలుగుదేశం పార్టీనే. ఎన్టీఆర్ తెలుగుదేశం మిగతా 2లో..

## రైతుల విషయంలో

# చంద్రబాబే బెస్ట్!



### రేవంత్ సంచలన కామెంట్లు

**హైదరాబాద్, విశ్వంవాయిస్ న్యూస్** రైతులకు మెరుగైన విద్యుత్ విషయంలో ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా పనిచేసిన చంద్రబాబు తీసు కున్న నిర్ణయమే మెరుగైందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. 24 గంటల పాటు రైతులకు విద్యుత్ అందాలనే నిర్ణయాన్ని అప్పట్లో చంద్రబాబే తీసుకున్నారని చెప్పారు. కేసీఆర్ తీసుకున్న నిర్ణయాలు ఏమీ లేవని.. గత ప్రభుత్వాలు తీసుకున్న నిర్ణయాలను మాత్రమే ఆయన అమలు చేశారని.. అందులోనూ కొన్నింటిని ఆయన ఆపేశారని చెప్పారు. రాష్ట్రంలో కొన్నాళ్లుగా రాజకీయ మంటలు రేపుతున్న విద్యుత్ ప్రాజెక్టుల అవకతవకలపై ఏర్పాటైన కమిషన్ వ్యవహారం అసెంబ్లీలో చర్చకు వచ్చింది. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ.. బీఆర్ ఎస్ పార్టీ తిన్నింటివాసాలు లెక్క పెడుతుందన్నా రు. విభజన సమయంలో ఏపీ నుంచి విద్యుత్ వాడుకున్న అంశం.. దీనికి సంబంధించి సుమారు 5 వేల కోట్ల రూపాయల పైచిలుకు మిగతా 2లో..


## జగన్‌పై షర్మిళ సెటైర్లు పీక్స్!



### "మీకు అసెంబ్లీ ఎందుకు.. మీడియా పాయింటే ఎక్కువ"...

**అమరావతి, విశ్వంవాయిస్‌న్యూస్ :** ఏపీలో పీసీసీ చీఫ్ అయిన ప్పటి నుంచీ జగన్ పై నిప్పులు చెరుగుతున్న వైఎస్ షర్మిల... ఎన్నికల ప్రచార సమయంలో ఆ డోస్ మరింత పెంచేసిన సంగతి తెలిసిందే. ఇక జగన్ అధికారం కోల్పోయి ప్రతిపక్షానికి పరిమితమైనా.. షర్మిళ వదిలిపెట్టడం లేదు. జగన్ లక్ష్యంగా నిప్పులు మిగతా 2లో..

## వైసీపీ నుంచి జంపింగులు ఖాయం !



**అమరావతి, విశ్వంవాయిస్‌న్యూస్ :** ఏపీలో అధికారం కోల్పోయిన వైసీపీలో ఇంకా చైతన్యం కలగడం లేదు. ప్రజలను కలుసుకునేందుకు, పార్టీని గాడిలో పెట్టేందుకు పార్టీ అధినేత జగన్ ఎలాంటి ప్రయత్నాలూ చేయడం లేదనే టాక్ వినిపిస్తోంది. దీంతో ఇక, పార్టీలో ఉండి ప్రయో జనం లేదని భావిస్తున్నచాలా మంది నాయకులు పార్టీ మారేందుకు రెడీ అవుతున్నారు. అయితే.. వీరికిఇప్పుడు కనిపిస్తున్న ఆల్టర్నేట్ పార్టీ జనసేన. ఉభయకుశలోపరిగా ఈ పార్టీ తమకు ప్రయోజనం కల్పిస్తుందని అంటున్నారు. జనసేనకు నాయకుల మిగతా 2లో..

## ఏపీ రాజకీయాల్లో

# పెను సంచలనం



**అమరావతి, విశ్వంవాయిస్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో పెను సంచలనం చోటు చేసుకుంది. వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ తల్లి వైఎస్ విజయమ్మతో అనంతపురం జిల్లా తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే జేసీ ప్రభాకర్ రెడ్డి భేటీ కావడం హాట్ టాపిక్ గా మారింది. హైదరాబాద్ లోటస్ పాండ్ లోని నివా సంలో విజయమ్మను జేసీ ప్రభాకర్ రెడ్డి కలిశారు. ఎందుకు కలి శారు? ఏం చర్చించారనే అంశాలపై స్పష్టత లేనప్పటికీ ఈ భేటీ ఏపీ రాజకీయాల్లో సంచలనానికి కారణమైంది. గతంలో జేసీ ప్రభా కర్ రెడ్డి.. వైఎస్ జగన్ ను దూషించారు. 'నీ మిగతా 2లో..

(మొదటిపేజీ తరువాయి)

## ప్రశాంత్ కిశోర్ పార్టీ రెడీ !

కీలక నిర్ణయం దిశగా అడుగులు వేస్తున్నట్లుగా తెలిపారు. ఇదిలా ఉంటే రాజకీయ వ్యూహకర్తగా ఐ పాక్ వ్యవస్థాపకుడిగా ప్రశాంత్ కిశోర్ దేశంలో అందరికీ తెలిసిన వారుగా ఉన్నారు. ఇక ఏపీలో 2019 ఎన్నికల్లో వైసీపీని అధికారంలోకి తీసుకుని రావడంలో తనదైన వ్యూహాలను అందించానని పీకే చెప్పుకుంటారు. అలా ఆయన ఏపీకి పరిచయం. ఇటీవల ఎన్నికల్లో పీకే టీడీపీకి కూడా పరోక్షంగా రాజకీయ సలహాలు ఇచ్చారని వ్యూహాలలో సాయం చేశారని ప్రచారం సాగింది. ఇదిలా ఉంటే బీహార్ లో 2025 నవంబర్ లో శాసనసభకు ఎన్నికలు జరగబోతున్నాయి. ఆ ఎన్నికలో అధికార జేడీయూ బీజేపీ కూటమిని ఢీ కొట్టడానికి పీకే జన్ సురాజ్ ని సిద్ధం చేస్తున్నట్లుగా తెలుస్తోంది. తాము నితీష్ ని గద్దె నుంచి దించుతామని ఆయన చెబుతున్నారు. మరి విపక్ష కూటమిగా ఇండియా కూటమి ఉంది.

## నిర్మలాపై రాహుల్ విమర్శలు

ఉన్నట్లు కనిపిస్తున్న రాహుల్ గాంధీ.. తాజాగా ఈ రోజు లోక్ సభలో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పై విమర్శలు గుప్పించారు! ఇందులో భాగంగా... కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్ కేవలం మిత్రపక్షాలను ప్రసన్నం చేసుకొవడానికే అన్నట్లుగా ఉందని ఎద్దేవా చేశారు. అనంతరం ఈ బడ్జెట్ ను "కుర్చీ బచావో" బడ్జెట్ గా అభివర్ణించారు. ఇదే సమయంలో ఇటీవల జరిగిన లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మేనిఫెస్టో నుంచి ఈ బడ్జెట్ ను కాపీ చేశారని ఆరోపించారు. ఏఏ (అంబానీ - అదానీ)కి మాత్రమే ప్రయోజనం కలిగించేలా, సామాన్య భారతీయులకు ఉపశమనం దక్కకుండా.. దళిత, ఆదివాసీ, ఓబీసీల ప్రస్థావనే లేకుండా ఈ బడ్జెట్ ను ప్రవేశపెట్టారని మండిపడ్డారు. ఇదే క్రమంలో... బడ్జెట్ ప్రవేశపెట్టే ముందు నిర్మాలా సీతారామన్ "హల్వా" వేడుకలో పాల్గొన్నారంటూ ఓ ఫోటోను సభలో ప్రదర్శించే ప్రయత్నం చేశారు రాహుల్. అయితే... సభలో పోస్టర్స్ ప్రదర్శించడానికి అనుమతి లేదంటూ లోక్ సభ స్పీకర్ ఓం బిర్లా అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రాహుల్ చేస్తున్న కామెంట్స్ కి నిర్మలా సీతారామన్ తలపట్టుకుని బాదుకుంటున్నట్లు కనిపించారు! దీనికి సంబంధించిన వీడియో ఇప్పుడు వైరల్ గా మారింది. దీనికి ఒక్కొక్కరూ ఒక్కో భావానువాదం చేస్తున్నారు. రాహుల్ గాంధీ అపరిపక్వత చూసి నిర్మలమ్మ తలబాదుకుంటున్నారని ఒకరంటే... రాహుల్ ఈ స్థాయిలో కడిగిపారేస్తుంటే ఏమి చెయ్యాలో తోచక, అడ్డుచెప్పలేక ఆమె అలా తలపట్టుకున్నారని ఇంకొకరు కామెంట్ చేస్తున్నారు. ఇదే సమయంలో... మరికొంతమంది కాంగ్రెస్ పార్టీ నాయకులు.. తమ పార్టీ లోక్ సభ ఎన్నికల మేనిఫెస్టోకు ఈ బడ్జెట్ కాపీ అంటూ కామెంట్లు చేశారు. ఇందులో భాగంగా... ఎన్నికలు తర్వాత గౌరవనీయులైన ఫైనాన్స్ మినిస్టర్.. కాంగ్రెస్ పార్టీ లోక్ సభ ఎన్నికల మేనిఫెస్టోను చదివినందుకు, అందులో 30వ పేజీలో పేర్కొన్న ఉపాధి-సంబధిత ప్రోత్సహకాన్ని ఆమె స్వీకరించినందుకు సంతోషిస్తున్నట్లు చిదంబరం ఎక్స్ లో పేర్కొన్నారు.

## పాస్ పుస్తకాలు

చేసింది. సరిహద్దు రాళ్లపైనా తన బొమ్మలు ఉండాలన్న నాటి సీఎం జగన్ కోరిక తీర్చుకునేందుకు రూ.650 కోట్లు ఖర్చు చేశారు.

**జగన్ బొమ్మల వల్ల రూ.700 కోట్ల వృథా..!!**

కేంద్రం చెప్పిన రీ సర్వేలో ఎక్కడా రాళ్లు పాతమని చెప్పకపోయినా తన బొమ్మల కోసం జగన్ గ్రానైట్ రాళ్లు సిద్ధం చేశారు. మాజీ సీఎం బొమ్మ ఉన్న 77 లక్షల గ్రానైట్ రాళ్లను ఏం చేయాలనే విషయంపై ప్రభుత్వ కసరత్తు చేస్తోంది. ఆ రాళ్లపై బొమ్మలు చెరపడానికి మరో రూ.15 కోట్లు ఖర్చు అవుతుందని అధికారులు తాత్కాలిక అంచనా వేశారు. జగన్ బొమ్మల పిచ్చి వల్ల మొత్తంగా రూ.700 కోట్ల వరకు ప్రజా సొమ్ము వృథా అవుతుందని గుర్తించారు. ఆ గ్రానైట్ రాళ్లను ఎలా ఉపయోగించుకోవచ్చు.. వాటితో ఏం చేయాలో చూడమని అధికారులకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు.

**రూట్ మ్యాప్ సిద్ధం..!!**

జిల్లాల వారీగా ఏ మేరకు భూములు అక్రమంగా అన్యాక్రాంతం అయ్యాయో లెక్కలు తీయాలని సీఎం ఆదేశాలు జారీ చేశారు.రెవెన్యూ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఆర్ పి సిసోడియా, సిసిఎల్ఏ ఆయా జిల్లాల్లో పర్యటించి సమాచార సేకరణకు రూట్ మ్యాప్ సిద్ధం చేసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. 22ఏ నుంచి ఫ్రీహోల్డ్ అయిన భూమిని రిజిస్ట్రేషన్ల దగ్గర మరోసారి పరిశీలించి వాటిలో నిజమైన లబ్ధిదారులు ఎంతమంది ఉన్నారో తేల్చాలని సీఎం ఆదేశించారు. రెవెన్యూ శాఖలో జరిగిన అక్రమాలు, ప్రభుత్వం తీసుకునే చర్యలపై మంత్రి అనగాని సత్య ప్రసాద్ మీడియాకు వెల్లడించారు.

**భూ సమస్యలపైనే అధిక ఫిర్యాదులు :** రాష్ట్రంలో ఎక్కడ చూసినా భూ సమస్యలపైనే ఎక్కువగా ఫిర్యాదులు వస్తున్నాయి. వైసీపీ ప్రభుత్వంలో భూములను అడ్డుపెట్టుకొని దోపిడీ చేశారు. జగన్ ప్రభుత్వ అక్రమాలపై ఈ రోజు సీఎం చంద్రబాబు నేతృత్వంలో సుదీర్ఘంగా సమీక్షించాం. మదనపల్లి ఫైళ్లు ఎంత దారుణంగా ఉన్నాయో చూశాం. వైసీపీ ప్రభుత్వంలో రాజకీయ నాయకుల చేతుల్లో అధికారులు కీలుబొమ్మలుగా ఉన్నారనే విషయం మా దృష్టికి వచ్చింది. అధికారుల నిర్లక్ష్యంతో రెవెన్యూ కార్యాలయాలకు భద్రత లేకుండా పోయింది. ఈ విషయంపై ప్రభుత్వ కార్యదర్శి అక్కడికి వెల్లి మరీ అధ్యాయనం చేశారు. మదనపల్లికి అధికారులు వెళ్లినప్పుడు ప్రజలు భారీగా తరలి వచ్చి ఫిర్యాదు చేశారు. ప్రస్తుతం ఉన్న ఆర్డీవో, అంతకు ముందు ఉన్న ఆర్డీవోతోపాటు గౌతమ్‌ను కూడా సస్పెండ్ చేస్తూ నిర్ణయం తీసుకున్నాం. ఎన్ని ఎకరాల భూమిని 22ఏ లో పెట్టారు ఎన్ని తొలగించారు... దాని ద్వారా ఎవరికి లబ్ధి కలిగింది ఆ లెక్కలను కూడా తీయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ల్యాండ్ గ్రాబింగ్ యాక్ట్ పైనా పూర్తిస్థాయిలో అధ్యయనం చేయాలని నిర్ణయం తీసుకున్నాం" అని మంత్రి అనగాని సత్య ప్రసాద్ స్పష్టం చేశారు.

**పాస్ పుస్తకాల్లో జగన్ ఫొటో ఎందుకు..? :** గతంలో ఏపీలో కూడా ల్యాండ్ గ్రాబింగ్ యాక్ట్ ఉండేది దాన్ని అధ్యయనం చేసి గుజరాత్‌లో యాక్ట్ తీసుకువచ్చారు... ఇప్పుడు మేము అధ్యయనం చేసి ఆ చట్టాన్ని ప్రజలకు మేలు చేసేలా నిర్ణయిస్తాం. ప్రైవేటు వ్యక్తులకు దోచిపెట్టిన భూముల వివరాలను వెంటనే అందించాలని సీఎం ఆదేశించారు. మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి సెంట్రల్ ప్రోగ్రాంను అడ్డం పెట్టుకొని తన పేరుతో వాటిని రాయించుకున్నారు. ఆయన పేరుతో ఉన్న సర్వే రాళ్లను ఎలా ఉపయోగించాలో పరిశీలిస్తాం. 78 లక్షల రాళ్లపై మాజీ సీఎం పేర్లు తీయాలంటే రూ.15కోట్లు ఖర్చవుతుంది. పాస్ పుస్తకాల్లో జగన్ ఫొటో ఎందుకు వేశారో అర్థం కావడం లేదు. ఇకపై క్యూఆర్ కోడ్‌తో పాటు భూమికి ఎలా వెళ్లాలో దారి కూడా చూపేలా ఇప్పుడు పాస్ పుస్తకం ఇస్తాం. 22 ఏ లో చేసిన తప్పులను కప్పిపుచ్చేలా మదనపల్లి ఫైళ్ల సంఘటన జరిగింది. విశాఖపట్నం, ఉమ్మడి చిత్తూరు, నెల్లూరు, ఒంగోలులో వైసీపీ ప్రభుత్వంలో జరిగిన అవకతవకలను పరిశీలించి ముఖ్యమంత్రి చంద్రబాబు అవసరమైన చర్యలు తీసుకుంటారు" అని మంత్రి అనగాని సత్య ప్రసాద్ పేర్కొన్నారు.

**మదన పల్లి ఫైల్స్‌పై.. :** మదనపల్లి సంఘటన విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల కాలేదు. రెవెన్యూ శాఖ స్పెషల్ సీఎస్ సిసోడియా సమగ్రంగా దర్యాప్తు చేస్తున్నారు. 100శాతం అక్కడ షార్ట్ సర్క్యూట్ అయ్యే అవకాశం లేదు. తప్పు చేసిన వారు ఎంతటి వారైనా వదిలేది లేదు. మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అయినా జగన్మోహన్ రెడ్డి అయినా వదిలిపెట్టే ప్రసక్తి లేదు" అని మంత్రి అనగాని సత్యప్రసాద్ హెచ్చరించారు.

**వలంటీర్లను ఏం చేద్దాం.. కూటమి సర్కారు తలకిందులు!**

వలంటీర్ల వ్యవస్థ ఏపీలో మరోసారి చర్చకు వచ్చింది. గత వైసీపీఈ హయాంలో 2.3 లక్షల మంది వలంటీర్లను నియమించారు. వీరికినెలకు రూ.5000 చొప్పున గౌరవ వేతనం ఇస్తూ.. ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరువ చేసేలా.. వారి సమస్యలకు పరిష్కారం చూపేలా.. జగన్ వ్యవహరించారు. వైసీపీ హయాంలో నియమితులైన వలంటీర్ల ద్వారా.. ప్రజలకు మేలు జరిగింద నేది నిర్వివాదాంశం. ఎక్కడొ ఒకరిద్దరు తప్పులు చేయడం అనేది అన్ని వ్యవస్థల్లోనూ ఉన్నదే. పోలీసు వ్యవస్థలోనూ ఎవడో ఒకడు తప్పు చేశాడని.. అందరినీ అదే గాటన కట్టేయొచ్చా? సో.. ఈవిషయం తెలుసుకునే..చంద్రబాబు వ్యూహాత్మకంగా ఎన్నికలకు ముందు వలంటీర్లను కొనసాగిస్తామన్నారు. రూ.5000 గౌరవ వేతనం స్థానంలో రూ.10 వేలు ఇస్తామని కూడా చంద్రబాబు ఎన్నికలకు ముందు హామీ ఇచ్చారు. అయితే.. ప్రభుత్వం ఏర్పడి 50 రోజులు దాటిపోతున్నా.. వలంటీర్లను ఎక్కడా వినియోగించుకోవడం లేదు. వారి పేరు, ఊరు కూడా ఎక్కడా వినిపించడం లేదు. ఈ విషయంపై మండలిలో సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రులు కూడా %-% తెలియదు%-% అని సమాధానమే చెప్పారు. మరోవైపు.. ఇటీవల మరో మంత్రి రాంప్రసాద్ రెడ్డి(రాయచోటి) మాత్రం వలంటీర్లను కొనసాగిస్తామ న్నారు. కానీ, దీనిపై సర్కారునుంచి స్పష్టత రాలేదు. ఈ పరిణామాలపై గ్రామీణ స్థాయిలో ఇప్పుడుచర్చ సాగుతోంది. మరో మూడు రోజుల్లోనే రాష్ట్ర వ్యాప్తంగా సామాజిక భద్రతా పింఛన్లను ఇంటికే ఇవ్వాల్సి రావడం.. దీనికి ఎవరి సేవలు వినియో గించుకోవాలన్న చర్చ తెరమీదికి రావడంతో మరోసారి వలంటీర్ల వ్యవహారంపై అందరి దృష్టీ మళ్లింది. సర్కారు ఈ దఫా వలంటీర్ల ను తీసుకువస్తుందని.. వారితోనే పింఛన్ల పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుడుతుందని కొందరు భావిస్తున్నారు.కానీ, లేదు.. లేదు.. ఈ సారి కూడా.. సర్కారు సచివాలయ ఉద్యోగులతోనే పింఛన్లు పంపిణీ చేయించనుందని పార్టీ వర్గాలు సహా.. కొందరు మంత్రులు వ్యాఖ్యానిస్తున్నారు. ఈ పరిణామాలతో అసలు వలంటీర్ల వ్యవస్థను కొనసాగిస్తారా? లేక వదిలేసినట్టేనా అనేది ఆసక్తిగా మారింది.

**వేతనం ఇస్తున్నారు!**

రాష్ట్రంలో వలంటీరు సేవలను ప్రభుత్వం వినియోగించుకున్నా.. వినియోగించుకోక పోయినా వారికి మాత్రం గత నెల 20-25 మధ్య రూ.5000 చొప్పున వేతనం ఇచ్చినట్టు అధికారులు తెలిపారు. ఇప్పుడు కూడా రూ.5000 చొప్పునే వేతనం ఇవ్వాలని నిర్ణయించారు. దీంతో సర్కారు పై నెలకు 15 కోట్ల రూపాయల నుంచి రూ.20 కోట్ల రూపాయల మేరకు భారం పడుతోంది. మరి ఇలాంటి సమయంలో వారి సేవలను ఎందుకు వినియోగించుకోవడం లేదనేది ఆసక్తికరంగా మారింది. అయితే.. వలంటీర్ల స్థానంలోనూ నూతన నియామకాలు చేయనున్నారని మరికొందరు చెబుతున్నారు. మరి ఏం చేస్తారో చూడాలి.

## అన్నదమ్ములు

నారా లోకేష్ సైతం పవన్‌ని గౌరవిస్తూ మర్యాదతోనే మెలగుతూంటే పవన్ కూడా చంద్రబాబుతో పాటు లోకేష్ పట్ల కూడా సమానమైన ప్రేమాభిమానాలను చూపిస్తున్నారు. ఇటీవల జనసేన పార్టీ సమావేశాలలో పవన్ మాట్లాడుతూ అన్నా క్యాంటీన్లలో కొన్నింటికి గోదావరి జిల్లాల అన్నదాత అద్భుత మహిళ అయిన డొక్కా సీతమ్మ పేరు ఎందుకు పెట్టకూడదని తన మనసులోని మాటను వ్యక్తం చేసారు. దానికి ఆచరణలో చేసి చూపించారు విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ జగనన్న గోరు ముద్ద పథకానికి పేరు మార్చి డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం అని పేరు పెట్టారు లోకేష్. అలాగే డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్, అబ్దుల్ కలాం వంటి మహనీయుల పేర్లను కూడా పెట్టారు. దీని మీద పవన్ కళ్యాణ్ స్పందిస్తూ చంద్రబాబుకు లోకేష్ కి ధన్యవాదాలు తెలిపారు. జాతి కోసం పాటు పడిన పెద్దలు ప్రముఖుల పేర్లను పెట్టడం ద్వారా స్ఫూర్తిని కలిగించారని చంద్రబాబుతో పాటు లోకేష్ ని కొనియాడారు. ఇక దానికి లోకేష్ బదులిస్తూ పవన్ అన్న స్ఫూర్తితోనే ఇదంతా అని అన్నారు. ఆయన ఆలోచనలను కూడా తాము తీసుకుంటూ ముందుకు సాగుతున్నామని అన్నారు. మొత్తం మీద చూస్తే పవన్ అన్నా అని లోకేష్ సంభోదించడం, పవన్ ఆలోచనలతో ముందుకు సాగుతున్నామని చెప్పడం వంటివి చూస్తే కనుక కూటమిలో కొత్త బంధం బాగుందని అంతా అంటున్నారు. పవన్ లోకేష్ ఇద్దరూ అన్న దమ్ములు మాదిరిగా ఉంటూ కీలకమైన శాఖలను చూస్తూ ముందుకు సాగుతున్నారని అంటున్నారు. రాజకీయాలకు భేషజాలకు అతీతంగా విశాలమైన దృక్పథంతో కూటమి అగ్ర నేతలు సాగడం మంచి పరిణామమని అంటున్నారు. ల

## టోల్ గేట్స్ ఉండవ్!

వేచి ఉండే సమయాన్ని తగ్గించడానికి ఫాస్ట్ ట్యాగ్ విధానం తీసుకొచ్చిన సంగతి తెలిసిందే. అయితే ఈ సారి అంతకు మించిన కొత్త విధానం తీసుకురాబోతున్నారు. అవును... ఇప్పుడు ఫాస్ట్ ట్యాగ్ విధానానికి సైతం స్వస్తి పలికి.. సరికొత్త విధానం తీసుకురావడానికి కేంద్రం సన్నద్ధమవుతోంది. ఈ మేరకు కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ ఇప్పటికే పలు సందర్భాల్లో ఈ విషయాన్ని ప్రస్థావించారు. మారుతున్న కాలంతో పాటు టెక్నాలజీ మారుతోందని అన్నారు. ఈ నేపథ్యంలోనే హైవేల మీద ఇకపై టోల్ గేట్స్ లేకుండా చేయడానికి ప్రభుత్వం సిద్ధమవుతోందని అంటున్నారు. దీనికోసం.. ఫాస్ట్ ట్యాగ్ విధానానికి సైతం స్వస్తి చెప్పి శాటిలైట్ విధానం ద్వారా టోల్ కలెక్షన్ చేయడానికి కేంద్రం సిద్ధమవుతోందని చెబుతున్నారు. దీంతో... ఇదే జరిగితే వాహనదారులు ఇకపై హైవేల మీద ఎక్కడా ఆగాల్సిన పనిలేదని అంటున్నారు. ఈ సందర్భంగా స్పందించిన నితిన్ గడ్కరీ... గ్లోబల్ నావిగేషన్ శాటిలైట్ సిస్టం (జీ.ఎన్.ఎస్.ఎస్.) ద్వారా టోల్ కలెక్షన్ చాలా సులభమని.. ఇప్పటికే బెంగళూరు - మైసూర్ నేషనల్ హైవే 275తో పాటు హర్యానాలోని పానిపట్ %-% హిసార్ నేషనల్ హైవే 709 మధ్యలో ఈ విధానం ద్వారా టోల్ వసూల్ చేయడానికి సంబంధించిన ట్రైల్ కూడా సక్సెస్ ఫుల్ గా పూర్తైనట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో... దేశంలోని ఇతర ప్రాంతాల్లో కూడా త్వరలోనే ఈ నూతన విధానాన్ని అమలులోకి తేనున్నట్లు చెబుతున్నారు! అంతకంటే ముందుగా... ఈ విధానం గురించి వాహనదారుల్లో అవగాహన కల్పించడానికి ఓ వర్క్ షాప్ కూడా ఏర్పాటు చేసినట్లు గడ్కరీ పేర్కొన్నారు. ఈ నూతన విధానం అమలులోకి వచ్చిన తర్వాత టోల్ ఫీజ్ చెల్లించడానికి ప్రత్యేకంగా వాహనాలను ఆపాల్సిన అవసరం లేదు! వాహనం ప్రయాణించిన దూరాన్ని శాటిలైట్ లెక్కగట్టి అమౌంట్ ను వ్యాలెట్ నుంచి కట్ చేసుకుంటుంది.

## జగన్‌పై నాగబాబు చురకలు

కామెంట్లు వైరల్ గా మారుతుంటాయి. ఈ నేపథ్యంలో తాజాగా మరోసారి వ్యంగ్యాస్త్రాలు సంధించారు నాగబాబు. అవును... వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పైనా, ఆ పార్టీ అధినేత జగన్ పైనా జనసేన నేత నాగబాబు చేసే ట్వీట్లు, కామెంట్లు, నర్మగర్భంగా పెట్టే కొన్ని పోస్టులు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతాయనే సంగతి తెలిసిందే. ఇక కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత కాస్త తగ్గినట్లే కనిపించినా.. ఈ మధ్య మళ్లీ మొదలుపెట్టినట్లున్నారు నాగబాబు. ఈ సందర్భంగా కోడి కత్తి కేసు ప్రస్థావన తెరపైకి తెచ్చారు నాగబాబు. ఈ సందర్భంగా ట్వీట్ చేసిన ఆయన... జగన్ నిన్నమొన్నటివరకు ముఖ్యమంత్రిగా బిజీగా ఉండటం వల్ల ఈ కోడి కత్తి కేసుపై పూర్తిగా కాన్ సంట్రేషన్ చేయలేదన్నట్లుగా మొదలుపెట్టిన నాగబాబు... ఇప్పుడు జగన్ ఫుల్ ఫ్రీ అన్నట్లుగా వెటకారమాడారు! ఈ సందర్భంగా జగన్ కు కూటమి ప్రభుత్వం న్యాయం చేయాలంటూ చంద్రబాబు, పవన్ కల్యాణ్, వంగలపూడి అనితలను కోరారు. "2019కి ముందు అప్పటి ఎమ్మెల్యేగా ఉండి, తదనంతరం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా మారి, ప్రస్తుతం పులివెందుల ఎమ్మెల్యేగా మిగిలినటువంటి జగన్ మోహన్ రెడ్డికి కూటమి ప్రభుత్వం న్యాయం చేయాలి" అంటూ మొదలుపెట్టిన నాగబాబు... "ఎందుకంటే.. 2019లో శ్రీను అనే వ్యక్తి ఆయనపై కోడికత్తితో దాడి చేశాడు. 5 ఏళ్లు అయినా కూడా ఆ కేసు ఇంకా కొలిక్కి రాలేదు" అందుకని అని చెప్పారు. అయితే... "అప్పుడంటే జగన్ మోహన్ రెడ్డికున్న బిజీ షెడ్యూల్ వల్ల ఆయనకు కుదరలేదు.. కానీ, ఇప్పుడు ఆయన ఖాళీగానే ఉన్నారు. అందువల్ల కూటమి ప్రభుత్వం ఆయనకు న్యాయం చేయాల్సిన అవసరం అత్యవసరంగా ఉంది" అని చెబుతూ... "అతని మీద హత్యాయత్నం చేసిన నేరస్థుడికి సరైన శిక్ష విధించాలి కదా!" అని అన్నారు.

## టీ-టీడీపీ అధ్యక్షుడిగా అరవింద్

స్థాపించి సీఎం అయ్యాకే బీసీలకు స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు అమల్లోకి వచ్చాయి. దీంతో తెలంగాణలో బీసీలు తెలుగుదేశానికి ఎప్పటికీ అభిమానులుగానే ఉంటారు. జీహెచ్ఎంసీ సహా ఏ ఎన్నికల్లోనూ విస్మరించలేని పాత్ర టీడీపీది. ఆరేళ్ల తర్వాత పునరుజ్జీవం.. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడినా తెలంగాణలో టీడీపీకి బలం ఉందనేలా 2014, 2018 ఎన్నికల ఫలితాలు వచ్చాయి. అయితే, బీఆర్ఎస్ అనుసరించిన విధానాలతో క్రమంగా ఆ పార్టీ నాయకులను కోల్పోయింది. మరీ ముఖ్యంగా 2018 తర్వాత. అప్పటినుంచి తెలంగాణలో టీడీపీ ఎన్నికలకు దూరంగా ఉంటోంది. అయితే, ఇటీవల ఏపీలో చంద్రబాబు నాయకత్వంలో టీడీపీ-జనసేన- బీజేపీ కూటమి ఘన విజయం సాధించడంతో తెలంగాణ తెలుగుదేశం పార్టీకి జీవం వచ్చింది. అంతేగాక.. ఇటీవల తెలంగాణ పర్యటనలో టీడీపీకి పూర్వ వైభవం తెస్తానని చంద్రబాబు ప్రకటించారు. దీంతో చంద్రబాబు కుమారుడు లోకేష్ సతీమణి బ్రాహ్మణికి తెలంగాణ టీడీపీ పగ్గాలు అప్పగిస్తారని జోరుగా ఊహాగానాలు వినిపించాయి. దీనికి చంద్రబాబు, లోకేష్, బ్రాహ్మణి తండ్రి బాలక్రిష్ణలూలు ఆమోదం తెలిపారన్న కథనాలు వచ్చాయి. కానీ, ఇవేమీకాకుండా వేరొక నాయకుడికి తెలంగాణ టీడీపీ పగ్గాలు దక్కనున్నాయి. బీసీ నేత.. టీడీపీకి వీర విధేయుడు.. నాగం జనార్దన్ రెడ్డి నుంచి దేవేందర్ గౌడ్ వరకు తెలంగాణ టీడీపీలో ఎందరో నాయకులు వెళ్లిపోయారు. ఎంపీలు, ఎమ్మెల్యేలు సహా ఇలాంటివారు ఎందరో. ఆఖరికి రావుల చంద్రశేఖర్ రెడ్డి కూడా ఇటీవల ఎన్నికల ముంగిట పార్టీ మారారు. కానీ, ఒక్క నాయకుడు మాత్రం పెద్ద పదవులు అనుభవించకున్నా టీడీపీని అన్ని కాలాల్లోనూ అంటిపెట్టుకుని ఉన్నారు. ఆయనే.. అరవింద్ కుమార్ గౌడ్. ఇప్పుడు ఆ విధేయతకు బహుమానం దక్కనుంది. తెలంగాణ టీడీపీ అధ్యక్షుడిగా బీసీ సామాజికవర్గానికి చెందిన అరవింద్ కుమార్ గౌడ్ కు పగ్గాలు అప్పగించాలని చంద్రబాబు నిర్ణయించినట్లు చెబుతున్నారు. రెండు రోజుల క్రితం అమరావతిలో తనను కలిసిన అరవింద్ కు సూచనప్రాయంగా అంగీకారం తెలిపినట్లు సమాచారం. అరవింద్ కుమార్ గౌడ్ ప్రస్తుతం టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు. ఆయన ఎవరో కాదు.. ఉమ్మడి ఏపీలో హోం మంత్రిగా పనిచేసిన తూళ్ల దేవేందర్ గౌడ్ కు స్వయానా మేనల్లుడు. అరవింద్ గతంలో అసిఫ్ నగర్ అసెంబ్లీ స్థానికి పోటీ చేసి ఓడిపోయారు. తెలంగాణలో టీడీపీని అందరూ వీడినా అరవింద్ మాత్రం చెక్కుచెదరకుండా ఉన్నారు.

## చంద్రబాబే బెస్ట్!

నిధులను బకాయి ఉన్న విషయాన్ని ఆయన పరోక్షంగా ప్రస్తావించారు. ఆనాడు ఇబ్బందుల్లో ఉన్నప్పుడు ఆదుకున్నారంటూ.. ఆయన ఏపీని పరోక్షంగా సమర్థించారు. కానీ, ఈ విషయాన్ని బీఆర్ ఎస్ నాయకులు మరిచిపోయారని చెప్పారు. ఇరవై సంవత్సరాలు కలిసి పని చేసిన సహచరులను(టీడీపీలో కేసీఆర్ ఉన్న కాలం) అగౌరవపరచడం సరికాదని తెలిపారు. విద్యుత్ ప్రాజెక్టుల విషయంలో కేసీఆర్ సత్య హరిశ్చంద్రుడు అయితే.. దానిని నిరూపించుకునేందుకు ఎందుకు వెనుకాడుతున్నారని ప్రశ్నించారు. విద్యుత్పై కమిషన్ వేయాలని బీఆర్ ఎస్ నాయకులు కోరా రని, ఇప్పుడు కేసీఆర్‌ను విచారించే పరిస్థితి వస్తే.. వెనకడుగు వేస్తున్నారని విమర్శించారు. ప్రస్తుతం జరుగుతున్న విచారణకు కేసీఆర్ హాజరు కావాల్సిందేనని రేవంత్ తేల్చి చెప్పారు. ఈ కమిషన్ కొత్త చైర్మన్‌ను సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు సోమవారం నియమిస్తామన్నారు. 24 గంటల విద్యుత్ ఇవ్వాలని చంద్రబాబు హయాంలోనే నిర్ణయం తీసుకున్నారని.. అప్పట్లో తానుకూడా ఉన్నానని రేవంత్ చెప్పుకొచ్చారు. అయితే.. ఏపీ విద్యుత్ బకాయిలపై మాత్రం పరోక్షంగా స్పందించారే తప్ప.. ప్రత్యక్షంగా ఎలాంటి కామెంట్లు చేయలేదు.

## జగన్‌పై షర్మిళ సెటైర్లు పీక్స్!

చెరుగుతున్నారు. ఈ నేపథ్యంలో.. ప్రస్తుతం సోషల్ మీడియా వేదికగా ఈ వైరం మరింత తీవ్రమైందనిపిస్తుంది! అవును... "సిగ్గు సిగ్గు! మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్! ప్రతిపక్ష హోదా ఇస్తేనే అసెంబ్లీలో అడుగుపెడతా అనడం జగన్ గారి అజ్ఞానానికి నిదర్శనం. ఇంతకుముంచిన పిరికితనం, చేతకానితనం, అహంకారం ఎక్కడ కనపడవు, వినపడవు.. అసెంబ్లీకి పోకుండా ప్రజాస్వామ్యాన్ని హేళన చేయడం దివాళాకోరుతనం" అంటూ షర్మిళ చేసిన ట్వీట్ ఇప్పుడు సోషల్ మీడియాలో తీవ్ర చర్చనీయాంశం అవుతుంది. ఈ ట్వీట్ కి... చంద్రబాబు ఏజెంటుగా రాజకీయాలు చేసేవారికీ.. ప్రజల తరుపున ప్రతీక్షణం ఆలోచించి, వారి కోసం పనిచేసేవారికీ మధ్య తేడా ఉంటుందంటూ వైసీపీ రియాక్ట్ అయ్యింది. ఇదే సమయంలో... షర్మిళ మాటలు చూస్తే జగన్ పై ద్వేషం కనిపిస్తోందే తప్ప, ప్రజా సమస్యలు ఎక్కడా కనిపించడం లేదని పేర్కొంది. రాష్ట్రంలో జరుగుతున్న అరాచకాలపై ఎప్పుడైనా ప్రశ్నించారా అంటూ నిలదీసింది. ఇదే క్రమంలో... పావురాల గుట్టలో పావురమైపోయాడని వైఎస్సార్ మరణాన్ని అవహేళన చేసినవారితో మీరు కలిసి నడవడం లేదా..? తెలంగాణలో పుట్టా, తెలంగాణలోనే ఉంటా అంటూ మాటలు చెప్పి, అక్కడ నుంచి పారిపోయి ఏపీకి రాలేదా..? మీకన్న పిరికివాళ్లు, మీకన్న అస్థిరత్వం లేనివాళ్లు, మీకన్నా అహంకారులు, స్వార్థపరులు ఎవరైనా ఉంటారా? అంటూ ఘాటుగా రియాక్ట్ అయ్యింది వైసీపీ. దీంతో... ఈ వైసీపీ ఘాటు రియాక్షన్ కు అంతకు మించిన ఘాటు రిప్లై ఒకటి పెట్టారు షర్మిళ. ఈ సందర్భంగా... జగన్ ని అసెంబ్లీకి వచ్చి చంద్రబాబుని నిలదీయమని చెబితే.. అది తాను చంద్రబాబుకి కొమ్ముకాసినట్లు ఉందా అని ప్రశ్నిస్తూ మొదలుపెట్టిన షర్మిల... "మీ మూర?త్వానికి మిమ్మల్ని మ్యూజియంలో పెట్టాలి" అంటూ కామెంట్ చేశారు. "మిమ్మల్ని అద్దంలో చూసుకోమని చెప్పింది అందుకే" అంటూ ఫైర్ అయ్యారు. అయితే... "మీకు చంద్రబాబు పిచ్చి పట్టుకుందని.. అందుకే అద్దంలో మీకు ఇప్పుడు కూడా చంద్రబాబే కనబడుతున్నాడని" సెటైర్లు వేశారు షర్మిళ. ఇక... "సోషల్ మీడియాలో నన్ను కించపరిచేటంత ద్వేషం మీకు ఉది.. మాకు ద్వేషం లేదు.. కానీ, తప్పును తప్పు అని చెప్పే ధైర్యం ఉంది" అని చెప్పుకున్న షర్మిళ... ఒక ప్రతిపక్ష మరో ప్రతిపక్షాన్ని ప్రశ్నించకూడదని ఎక్కడైనా ఉందా? అని ప్రశ్నించారు. ఇక తప్పుచేస్తే ఏ పార్టీని అయినా ప్రశ్నించే అధికారం తమకు ఉందని.. అది అధికార పార్టీనా, ప్రతిపక్ష పార్టీనా అనంది ముఖ్యం కాదని చెప్పిన షర్మిళ... జగన్ అసెంబ్లీకి వెళ్లకపోవడం తప్పని.. చట్ట సభను గౌరవించకపోవడం తప్పని.. కాబట్టే రాజీనామా చేయమని అడుగుతున్నట్లు స్పష్టం చేశారు. వైఎస్సార్ విగ్రహాలు కూల్చేస్తే.. అక్కడికి వచ్చి ధర్నా చేస్తానని అధికార పార్టీని హెచ్చరించింది తానే అని అన్నారు. ఇప్పుడు వైఎస్సార్సీపీలో "వై" అంటే వైవీ సుబ్బారెడ్డి, "ఎస్" అంటే సాయిరెడ్డి, "ఆర్" అంటే రామకృష్ణారెడ్డి మాత్రమే అని అన్నారు. అందువల్లే వైఎస్సార్ లాగా అసెంబ్లీలో పోరాడటం చేతకాదు అని.. మీకు మీడియా పాయింటే ఎక్కువని షర్మిళ ఎద్దేవా చేశారు. ఇదే క్రమంలో... తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ రుణమాఫీ చేసినందుకు గర్వపడుతున్నట్లు చెప్పిన షర్మిళ... 3వేల కోట్లతో ప్రతీఏటా ధరల స్థిరీకరణ నిధి అని, 4వేల కోట్లతో ప్రతీ ఏటా పంట నష్టపరిహారం అని రైతులను నిలువునా మోసం చేసింది వైసీపీ ప్రభుత్వమే అని.. వైఎస్సార్ జలయజ్ఞానికి తూట్లు పొడిచారని దుయ్యబడుతూ... మీ కంటే మోసగాళ్లు ఉంటారా అని ప్రశ్నించారు.

## వైసీపీ నుంచి జంపింగులు ఖాయం !

అవసరం ఉంది. వైసీపీలో ఉన్న నాయకులకు షెల్టర్ అవసరం ఉంది. దీంతో ఈ పార్టీ వైపు నుంచి నాయకులు జంప్ చేసేందుకు రెడీ అవుతున్నారు. అయితే.. రాజకీయాల్లో సెంటిమెంట్లకు పెద్దపీట వేస్తారనే చర్చ ఉన్న నేపథ్యంలో జంపింగ్ నాయకులు కూడా ఇప్పుడు ముహూర్తాలు చూసుకుంటున్నారు. ప్రస్తుతం ఆషాఢం నడుస్తుండడంతో చేరికలకు ముహూర్తాలు లేవని తెలుస్తోంది. దీంతో నాయ కులు వెనుకంజ వేస్తున్నారు. మరోవైపు.. వైసీపీ నాయకులు చాలా వ్యూహాత్మకంగా కూడా వ్యవహరిస్తున్నారు. అధికార పార్టీ విషయంలో ఎలాంటి విమర్శలు చేయకుండా చాలా మౌనంగా ఉంటున్నారు. ఇదంతా గమనిస్తున్నవారు..పాపం వారింకా ఓటమి నుంచి కోలుకున్నట్టు లేదనే వ్యాఖ్యలు చేస్తున్నా.. అసలు వాస్తవం అది కాదని.. రేపో మాపో పార్టీ మారేందుకు రెడీ అయిన నేపథ్యంలో ఇప్పుడు వైసీపీని వెనుకేసుకు రావడం ఎందుకున్న ఉద్దేశంతోనే వారు అలా సైలెంట్‌గా ఉంటున్నారని సమాచారం.

**ఎక్కడెక్కడ?**

ఇక, జంప్ చేయాలని భావిస్తున్న నాయకుల జాబితా చూస్తే.. పెద్దదిగానే ఉందని అంటున్నారు పరిశీలకులు. విశాఖపట్నం, ఉభయ గోదావరి జిల్లాల్లో వైసీపీ ఖాళీ అయినా ఆశ్చర్యం లేదనే టాక్ జోరుగానే వినిపిస్తోంది. అదేసమయంలో ఏలూరు, చిత్తూ రుల నుంచి కూడా పెద్ద ఎత్తున చేరికలు ఉండే అవకాశం కనిపిస్తోంది. వచ్చే ఎన్నికల నాటికి రాష్ట్రంలో సీట్ల సంఖ్య పెరుగుతోంది. ఈ నేపథ్యంలో జనసేనకు అభ్యర్థుల కొరత వెంటాడుతోంది. దీనిని అందిపుచ్చుకునేందుకు ఇప్పటికే సభ్యత్వ నమోదుప్రక్రియ ప్రారంభించారు. దీనిని మరింత పుంజుకునేలా చేయడంతోపాటు.. వచ్చేవారిని వచ్చినట్టు పార్టీలో చేర్చుకునేందుకు జనసేన సిద్ధంగానే ఉంది.

## పెను సంచలనం

య.. నా.. కొ..కా' అంటూ చెప్పలేని, రాయలేని భాషలో బూతులు లంకించుకున్నారు. ఆ తర్వాత వైఎస్ జగన్ అధికారంలోకి వచ్చాక జేసీ బ్రదర్స్ పై భారీ ఎత్తున కేసులు నమోదయ్యాయి. ముఖ్యంగా జేసీ ప్రభాకర్ రెడ్డే ఎక్కువ కేసులను ఎదుర్కొన్నారు. వైఎస్సార్ ఉన్నప్పుడు జేసీ బ్రదర్స్ కాంగ్రెస్ పార్టీలోనే ఉన్నారు. అనంతపురం జిల్లాలో చక్రం తిప్పారు. రాష్ట్ర విభజన తర్వాత జేసీ బ్రదర్స్ 2014లో టీడీపీలో చేరారు. తాడిపత్రి నుంచి జేసీ ప్రభాకర్ రెడ్డి ఎమ్మెల్యేగా, అనంతపురం నుంచి ఎంపీగా జేసీ దివాకర్ రెడ్డి విజయం సాధించారు. 2019 ఎన్నికల్లో వీరికి బదులుగా వీరిద్దరి కుమారులు బరిలోకి దిగి ఓటమి పాలయ్యారు. ఇక ఇటీవల ఎన్నికల్లో జేసీ కుటుంబంలో ఒక్కరికే సీటు దక్కింది. తాడిపత్రి ఎమ్మెల్యేగా జేసీ ప్రభాకర్ రెడ్డి కుమారుడు జేసీ అస్మిత్ రెడ్డి విజయం సాధించారు. దీంతో జేసీ ప్రభాకర్ మున్సిపల్ చైర్మన్ గా బాధ్యతలు చేపట్టారు. ఇప్పుడు ఉన్నట్టుండి వైఎస్ విజయమ్మతో జేసీ ప్రభాకర్ రెడ్డి భేటీ కావడం హాట్ టాపిక్ గా మారింది. ఆయన ఎందుకు కలిశారనేది ఇంకా వెల్లడి కాలేదు. జేసీ ప్రభాకర్ రెడ్డి, విజయమ్మ సోఫాలో పక్కపక్కనే కూర్చుని మాట్లాడుకోవడం, విజయమ్మ చేతిలో సాసర్, టీ కప్పు ఉండటం ప్రాధాన్యం సంతరించుకుంది. ఇందుకు సంబంధించిన ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. అసలు ముందు ఎవరిని ఎవరు కలిశారనేది కూడా మీడియాకూ తెలియలేదు. చివరకు జేసీ ప్రభాకర్ రెడ్డే హైదరాబాద్ లోని లోటస్ పాండ్ లో విజయమ్మను కలిశారని తేలింది.

# ఎడిటర్ వాయిస్

## ముందడుగు!

ఖనిజ సంపద అధికంగా ఉన్న ఒడిషా, పశ్చిమ బెంగాల్, జార్ఖండ్, ఛత్తీస్‌గఢ్ తదితర రాష్ట్రాలకు సుప్రీం తీర్పు గొప్ప విజయంగా చెప్పవచ్చు. ప్రభుత్వానికి చేసే చెల్లింపులన్నిటినీ కేవలం పన్నులుగా పరిగణించుకూడదని ప్రధాన న్యాయమూర్తి స్పష్టం చేశారు. ఖనిజాలు, గనులతో కూడిన భూమికి పన్ను విధించడానికి రాష్ట్రాల శాసనసభలకే అధికారం ఉంటుంది తప్ప పార్లమెంటుకు ఆ హక్కు ఉండదు. ఈ వ్యవహారంలో తలదూర్చే అధికారం కేంద్రానికి లేదు' అని మెజారిటీ న్యాయమూర్తులు ఇచ్చిన రూలింగ్ నిర్ణయాత్మకమైనది. రాష్ట్రాల హక్కులను ఒక్కొక్కటిగా గుంజుకుంటూ కేంద్ర ప్రభుత్వం వాటిని మున్సిపాలిటీలకన్నా అధ్వాన్నం మార్చివేయ జూస్తున్న ప్రస్తుత తరుణంలో సర్వోన్నత న్యాయస్థానం తీర్పు గొప్ప ముందడుగు. విచారణ సందర్భంగా కేంద్రం తరపున సొలిసిటర్ జనరల్ వాదనలు వినిపిస్తూ ఖనిజాలు ఉన్న భూములపై రాష్ట్రాలు పన్నులు విధించేట్లైతే, ఆ హక్కు కేంద్రానికే ఉంటుందని వాదించడమేగాక రాష్ట్రాలు ఎవరికి వారు వేర్వేరుగా లెవీ విధిస్తే ప్రతికూల ప్రభావం పడుతుందన్న వితండ వాదనను ధర్మాసనం నిర్ద్వంద్వంగా తిరస్కరించడం ముదావహం. భారత్‌లో ఖనిజాలు, గనులవంటి నిక్షేపాలుగల రాష్ట్రాలు ఆదాయపరంగా బీదవిగా ఉన్నాయి. పైన పేర్కొన్న రాష్ట్రాలు అటువంటివే. ఆ ఖనిజాల వెలికితీతవల్ల తీవ్రమైన కాలుష్యం బారిన కూడా పడేది ఆయా రాష్ట్రాల ప్రజలే! అందునా అత్యధికులు ఆదివాసీలు కావడం గమనార్హం. సుప్రీం కోర్టు తాజా తీర్పు ఆయా రాష్ట్రాల ఖజానాకు రాయల్టీ ఆదాయాన్ని సమకూర్చడంవల్ల ఆర్థిక పరిస్థితి తప్పక మెరుగుపడుతుంది. తద్వారా రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి కూడా తోడ్పడుతుంది. సముద్ర తీర రాష్ట్రాలు సహజ వనరులవల్ల కొంత ప్రయోజనం పొందుతుండగా వెనుకబడిన కొండ ప్రాంత రాష్ట్రాలు కూడా టూరిజం వంటి రంగాల ద్వారా ఆదాయాలు పొందుతున్నాయి. ఖనిజ రాయల్టీ ద్వారా ఈ రాష్ట్రాలు కూడా ప్రయోజనం పొందవచ్చు. నరేంద్ర మోడీ అధికారానికి వచ్చాక 'సహకార ఫెడరలిజం' అని మాటల్లో చెబుతూ ఆచరణలో రాష్ట్రాల హక్కులను ఒక్కొక్కటిగా లాగేయడం మనందరికీ తెలిసిందే. ఆయా శాసనసభలు ఆమోదించిన పలు బిల్లులకు గవర్నర్లు మోకాలడ్డడం, వాటిని క్లియర్ చేయాలని కోరుతూ కేరళ, పంజాబ్, తమిళనాడు తదితర రాష్ట్రాలు సుప్రీం కోర్టు గడపతొక్కిన పరిస్థితి కూడా తాజా చరిత్ర. అంతేగాక రాష్ట్రాలకు కేటాయించాల్సిన పన్నుల వాటా విడుదల కోసం హస్తినాపురిలో ముఖ్య మంత్రులు ధర్నా చేయాల్సిన దుస్థితి దాపురించింది. ఇలాంటి నేపథ్యంలో ఫెడరలిజానికి బలం చేకూర్చే రాజ్యాంగ విస్తృత ధర్మాసనం తీర్పు ఎంతో ఊరటనిస్తుంది.




ఎడిటర్ : కె. సునీల్‌కుమార్

### అమ్మవారికి చీర, సారె అందజేసిన
## బత్తుల వెంకటలక్ష్మి



సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్: సీతానగరం మండలం రఘుదేవపురం గ్రామంలో ఆషాఢమాసం సందర్భంగా శాకాంబరీ అవతారమెత్తిన దుర్గమ్మ అమ్మవారికి చీర, సారె అందించే కార్యక్రమం అంగరంగ వైభవంగా కన్నులపండుగా జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని ఆడపడుచులతో కలిసి రాజానగరం నియోజవర్గం జనసేన పార్టీ కోఆర్డినేటర్ బత్తుల వెంకటలక్ష్మి ఊరేగింపుగా వెళ్లి అమ్మవారిని దర్శించి చీర, సారె అందజేసారు. అనంతరంబత్తుల వెంకటలక్ష్మిని ఆలయ కమిటీ వారు సత్కరించారు. ఈ కార్యక్రమంలోఎన్డీఏ నాయకులు, కార్యకర్తలు, భక్తులు పాల్గొన్నారు.

### స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో
## ఆరవ రోజు శిక్ష సప్తహ్ కార్యక్రమం



సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్: తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో అరువు రోజు ఎకో క్లబ్ ఏర్పాటు చేశారు. ఎకో క్లబ్ ఉద్దేశ్యం విద్యార్థులుకు తెలుపడం జరిగింది. నీరు, భూమి, గాలి, శక్తి వనరులు వినియోగం వంటి విషయాలు తెలిపారు. ఎనిమిది తొమ్మిది తరగతి విద్యార్థులు చురుకుగా పాల్గొన్నారు. అనంతరం మొక్కలు నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో పీడీ లు సింహాద్రి, శంకర్ రావు పాల్గొన్నారు. ఎకో క్లబ్ కన్వీనర్ గా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె . సతీష్ కుమార్,సైన్స్ ఉపాధ్యాయులు తమ్మయ్య కోఆర్డినేటర్ గా వ్యవహరించారు. విద్యార్థులు నుండి జి. దుర్గ దేవి టీం లీడర్ ఎన్నిక చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

### పర్యావరణ పరిరక్షణతోనే ఆరోగ్యవంతమైన
## జీవితం తమ్మయ్య బాబు



ఏలేశ్వరం, విశ్వ వాయిస్ న్యూస్ : మండలంలోని లింగంపర్తి గ్రామంలో ప్రముఖ నేత్ర వైద్యులు, లయన్స్ క్లబ్ అధ్యక్షులు అనుసూరి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రత్తిపాడు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ వరుపుల తమ్మయ్య బాబు విచ్చేశారు. ఈ సందర్భంగా తమ్మయ్య బాబు మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా ప్రస్తుతం ఎదుర్కొంటున్న ప్రధాన సమస్య పర్యావరణ పరిరక్షణ అని, మారిన పరిస్థితుల్లో పర్యావరణ పరిరక్షించుకోవలసిన అవశ్యకత ఎంతైనా ఉందని ఇది ఏ ఒక్కరి వల్ల అయ్యే పని కాదని అందరూ చేయి చేయి కలిపి సమిష్టిగా ముందుకు సాగితే ఫలితాలను అందుకోగలమని అందుకే ప్రతి ఒక్కరు మొక్కలను నాటడం వల్ల కొంతవరకు పర్యావరణాన్ని పరిరక్షించుకోవచ్చని ఆయన అన్నారు. అంతేకాకుండా వైద్యులు నాగేశ్వరరావు తన సొంత ఖర్చులతో మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం చాలా ఆనందంగా ఉందని ప్రతి ఒక్కరు తమకు వీలైనంతవరకు ఇలాంటి పర్యావరణాన్ని పరిరక్షించేందుకు తమ వంతు కృషి చేయాలని ఆయన అన్నారు. అనంతరం వైద్యులు నాగేశ్వరరావు మాట్లాడుతూ మండల వ్యాప్తంగా తన సొంత ఖర్చులతో మొక్కలను నాటడం చాలా సంతోషంగా ఉందని భావితరాలకు ఇవి ఉపయోగపడతాయని పర్యావరణాన్ని కొంతవరకు పరిరక్షించుకోవచ్చని, ఇలాగే అందరూ చేయి చేయి కలిపి ముందుకు సాగితే మంచి ఫలితాలను అందుకోగలమనారు. అంతేకాకుండా ఇటీవల కన్నుమూసిన చిప్కో ఉద్యమ నేత సుందర్లాల్ బహుగుణ చెట్లను కాపాడేందుకు, అడుగులను సంరక్షించేందుకు జీవితకాలం వేచించారని ఆయన అన్నారు. పర్యావరణాన్ని పరిరక్షించుకునేందుకు ప్రతి ఒక్కరూ ఇందులో భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు.

## స్వదేశానికి క్షేమంగా తిరిగి వచ్చిన వీరేంద్ర కుమార్



అంబాజీపేట, విశ్వం వాయిస్ న్యూస్ : ఏజెంట్ చేతిలో మోసపోయిన అంబాజీపేట మండలం ఇసుకపూడి గ్రామానికి చెందిన సరెళ్ళ వీరేంద్ర కుమార్ సోమవారం ఉదయం ఇసుకపూడి గ్రామానికి చేరుకున్నారు. వీరేంద్రను చూసిన తల్లిదండ్రులు, సోదరులు, బంధువులు భావోద్వేగం చెందారు .... వారి ఆనందానికి అవధులు లేవు. కుమారుని చూసి తల్లిదండ్రులను ఆనందభాష్పాలతో కుమారున్ని ముద్దాడారు. ఈసందర్భంగా వీరేంద్ర విలేఖరులతో మాట్లాడుతూ ఈనెల 10వ తారీకున కత్తర్ తీసుకు వెళ్తానని ఏజెంట్ సౌదీ అరేబియా కి తీసుకొని వెళ్లి అమ్మి వేశాడని తెలిపాడు. లక్ష ముప్పై వేల రూపాయలు ఏజెంట్ కి కట్టినట్టు తెలిపాడు. తనుకు వచ్చిన కష్టం పగవాడికి కూడా రాకూడదు అని తెలిపాడు. తినడానికి తిండి లేక, తాగటానికి నీరు లేక సౌదీ అరేబియాలో ఎడారిలో ఒంటెలు, గొర్రెలు మేపడానికి ఎండలో వదిలేసాడని తెలిపాడు. తన గోడును వాట్సాప్ సామాజిక మధ్యమాలలో తెలిపినప్పుడు వెంటనే ప్రభుత్వం స్పందించి సౌదీ అరేబియా ఎన్నారై, మంత్రి నారా లోకేష్ చొరవతో తనను భారతదేశానికి క్షేమంగా తిరిగి వచ్చినట్లు తెలిపాడు. తనకు సహకరించిన తెలుగుదేశం పార్టీ ఎన్ఆర్ఐ సభ్యులకు, తెలుగుదేశం పార్టీకి సీఎం చంద్రబాబు నాయుడుకి, మంత్రి లోకేష్‌కి ప్రత్యేక ధన్యవాదాలు వీరేంద్రతోపాటు వీరేంద్ర కుటుంబీకులు తెలిపారు.

### మృతుని కుటుంబానికి 5000 ఆర్థిక సహాయం అందించిన
## సిపిఐ ఎం ఎల్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి పలివెల వీరబాబు




సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్ : తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలం చీపురుపల్లి గ్రామానికి చెందిన బిల్లా కృతి దుర్గా కుమారుడు వెంకటేష్ ఇటీవల అనారోగ్యంతో నాలుగు రోజుల క్రితం మృతి చెందడంతో విషయం తెలుసుకున్న సిపిఐ ఎంఎల్ రాష్ట్ర కార్యదర్శి పలివెల వీరబాబు మృతుని కుటుంబ సభ్యులకు ఐదు వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించి దాతృత్వాన్ని చాటుకున్నారు మృతుని కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలిపారు, ఈ సందర్భంగా పలివెల వీరబాబు మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా నిరుపేద కుటుంబాలకు ఏ చిన్న ఆపద వచ్చిన అనారోగ్యంతో ప్రమాదవశాత్తు స్వర్గీయులైన వారికి సిపిఐ ఎంఎల్ పార్టీ తగిన ఆర్థిక సహకారాన్ని అందించడం జరుగుతుందని అన్నారు, ఈ కార్యక్రమంలో సీతానగరం మండలం అధ్యక్షుడు సిద్దే నాగరాజు జిల్లా కమిటీ సభ్యుడు నందమూరి చిట్టి స్వామి తదితరులు పాల్గొన్నారు.

### ఆర్. అండ్.ఆర్. ప్యాకేజీ, శాశ్వత పునరావాస
## పరిష్కారం కోసం బిజెపి కృషి చేస్తుంది



చింతూరు డివిజన్ విశ్వం వాయిస్ న్యూస్: విలీన మండలాల చింతూరు, కూనవరం మండలం లోని వరద బాధితులను బిజెపి జిల్లా నాయకులు పొంగి రాజారావు సాయకత్యంలోని 8మంది సభ్యులు పర్యటించారు. ఈ సందర్భంగా పొంగి రాజారావు నిర్వాసితులతో మాట్లాడుతూ. నిర్వాసితులకు శాశ్వత పరిష్కారం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని, మొన్న బడ్జెట్లో 1200 కోట్లు పోలవరం కోసం కేటాయిం చిందని అన్నారు. ఈ ఈ ప్రాంత సమస్యలు తెలుసుకోని ప్రధాని మోడీకి తెలిపేందుకుఈ ప్రాతంలో పర్యటిస్తున్నామని వరద బాధితులకు, ఇస్తున్న రేష న్ బియ్యం కాకుండా వరద బియ్యం అందరికి అందేలా చూడాలని జిల్లా కలెక్టర్కు చెబుతా మన్నారు, చింతూరులో 100 పడకల ఆసుపత్రి ఏర్పాటుకు చంద్రబాబు. వైద్యశాఖ మంత్రి దృష్టికి తెస్తామన్నారు, ఈ కార్యక్రమంలో చింతూరు మండల బిజెపి అధ్యక్షుడు డివిఎస్ రమణారెడ్డి, బిజెపి జిల్లా కార్యదర్శి పాయం వెంకయ్య, ఉడుముల వెంకటరమణ,తెలుగుదేశం చింతూరు మండల అధ్యక్షులు ఇల్లా చిన్నారెడ్డి, జనసేన నాయకులు తీగల రవి తదితరులు పాల్గొన్నారు.

## ముంపు గ్రామాలకు పునరావస సహాయ కేంద్రాలు



అమలాపురం, విశ్వంవాయిస్ న్యూస్ : గోదావరి నది వరదలు మూలంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో 12 మండలాలలో 47 ఆవాసాలు ముంపు బారిన పడినట్లు జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ తెలిపారు. వరద ప్రభావంతో 21,492 కుటుంబాలు ముంపు బారిన పడ్డాయని ముంపు తరలింపు సహాయ కార్యక్రమాలు నిమిత్తం 75 బోట్లను వినియో గించడం జరుగుతుందన్నారు. జిల్లాలో ముంపు బాధితుల సంరక్షణ కొరకు ఒక జాతీయ విపత్తు స్పందన బృందం సహాయక చర్యలు లో నిమగ్నమై ఉందని తెలి పారు. అల్లవరం మండలం బోడసకుర్రు, ముమ్మిడివరం మండలం తానే లంక గ్రామాలలో పునరావస్ కేంద్రాలు ముంపు బాధితుల కొరకు నిర్వహించడం జరుగు తుందన్నారు.. 293 కుటుంబాలకు చెందిన 809 మంది సభ్యులను సురక్షిత ప్రాంతాలకు తరలించడం జరిగిం దన్నారు, 8600 ఆహార ప్యాకెట్లను సరఫరా చేయడం జరిగిందన్నారు 2,300 వాటర్ ప్యాకెట్లు, 13,736 వాటర్ క్యాన్లు సరఫరా చేయడం జరిగిందన్నారు. గోదావరి వరదల ముంపు మూలంగా ఒక కచ్చా గృహం పూర్తిగా దెబ్బతిందని ఏడు గృహాలు పాక్షికంగా దెబ్బతిన్నాయని ఐదు గుడిసెలు దెబ్బతిన్నట్లు ఆయన తెలిపారు. ముంపు బాధిత లంక గ్రామాలలో 60 వైద్య శిబిరాలు నిర్వహించి ముంపు బాధితులు ఆరోగ్య భద్రత చర్యలు చేపట్టామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన 25 కేజీల బియ్యం లీటర్ పామ్ ఆయిల్, కిలో కందిపప్పు కిలో ఉల్లిపాయలు కిలో బంగాళదుంప లను గుర్తించిన 16,182 కుటుంబాలలో 15,592 కుటుంబాలకు అందించడం జరిగిందన్నారు.

## దేవస్థాన భూములను కౌలుకు చేస్తున్న రైతులకు కౌలు కార్డులు ఇవ్వాలి



రాయవరం, విశ్వం వాయిస్ న్యూస్: దేవస్థాన భూములను కౌలుకు చేస్తున్న రైతులకు కౌలు కార్డులు ఇవ్వాలని బిజెపి నేతలు కోరారు. ఈ సందర్భంగా కోనసీమ జిల్లా బిజెపి ఉపాధ్యక్షుడు, లొల్ల గ్రామ సర్పంచ్ చాట్రాతి జానకి రాంబాబు మాట్లాడుతూ దేవస్థాన భూములను కౌలుకు చేస్తున్న రైతులకు కౌలు కార్డులు ఇవ్వకపోవడం బాధాకరమన్నారు. అధికారులను ఇందుకు సంబంధించి అడిగితే, దేవస్థానం భూములు ఆన్లైన్లో చూపించడం లేదని అందుచేత ఆ రైతులకు కౌలు కార్డులు ఇవ్వలేమని, దీనిపై ప్రభుత్వమే చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులు తెలిపారన్నారు. గత ప్రభుత్వాలు కౌలు కార్డులు ఇచ్చారని ప్రస్తుత ఎందుకు ఇవ్వడం లేదని వారి ప్రశ్నిస్తున్నారు. ఇందుకు సంబంధించి డిప్యూటీ తాసిల్దార్ జానకి రామయ్య కు వినతిపత్రం ఇచ్చామన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు నరాల రాంబాబు, బీజేవైఎం సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, బిజెపి జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ చిరట్ల సుబ్బారావు, మండల శాఖ అధ్యక్షుడు శాకా దుర్గా శ్రీనివాస్,ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఈరెళ్ల కృష్ణమూర్తి, గుత్తుల వెంకటరమణ ,అంగర జనార్ధన ఆచార్యులు తదితరులు పాల్గొన్నారు.

### ఎస్.ఎఫ్.ఐ కాకినాడ రూరల్
## మండల నూతన కమిటీ ఎన్నిక



కాకినాడ రూరల్, విశ్వం వాయిస్ న్యూస్ : భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్.ఎఫ్.ఐ) కాకినాడ రూరల్ మండల కమిటీని నూతనంగా ఎన్నుకోవడం జరిగింది. కమిటీ అధ్యక్షుడిగా రాజేష్ ,కమిటీ కార్యదర్శి గా సాహిత్ కమిటీ సభ్యులు ఎన్నుకోవడం జరిగింది. మండలం ఉపద్యక్షులుగా సాయి నిఖిల్, సత్యసాయి సహాయ కార్యదర్శిలుగా వెంకట మణికంఠ, అమృత కమిటీ సభ్యులుగా శ్రావణి, కవిత, విద్యా, సిద్ధి రామ కైలాష్, గమనివేలు, వాసు, రోహిత్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం.గంగా సూరిబాబు ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యుడు సాహిత్ సంయుక్తంగా మాట్లాడుతూ కాకినాడ రూరల్ మండలంలో విద్యారంగ అభివృద్ధికి మరియు విద్యారంగంలో వచ్చిన సమస్యల పరిష్కారానికై ఈ కమిటీ కృషి చేస్తుంది అని అన్నారు. ఎస్ ఎఫ్ ఐ అభివృద్ధి కీ బలోపేతం చేస్తామని అన్నారు. ప్రభుత్వ విద్యా రంగం అభివృద్ధి కీ ఈ కమిటీ కృషి చేస్తుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం.గంగా సూరిబాబు,ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యుడు వాసుదేవ్ మరియు కాకినాడ రూరల్ మండల నూతన కమిటీ సభ్యులు పాల్గొనడం జరిగింది.

## నష్టపోయిన రైతులను అన్ని విధాల ఆదుకుంటాం



సీతానగరం విశ్వంవాయిస్ న్యూస్: తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలం రాపాక గ్రామంలో వరద ఉధృతి కారణంగా నీట మునిగిన పంట పొలాలను మంత్రి అచ్చం నాయుడు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ, తెదేపా ఇంచార్జ్ రాష్ట్ర కార్యదర్శి బొడ్డు వెంకటరమణ చౌదరి, రాష్ట్ర వ్యవసాయ శాఖ కమిషనర్ ఢిల్లీ రావు, జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి, జాయింట్ కలెక్టర్ ఉన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా పంట నష్టం అంచనా వేయడం జరుగుతుందని ప్రతి రైతుకు పంట నష్టపరిహారం చెల్లిస్తామని హామీ ఇచ్చారు. ప్రతి రైతును ప్రకృతి విపత్తుల సమయంలో పంట నష్ట నివారణ కోసం కొత్త వంగడాలు సృష్టిస్తామన్నారు. గోదావరి పరివాహక ప్రాంతంలోని ఏటిగట్ల ప్రతి ష్టతకు శాశ్వత ప్రాతిపదికన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేశారు. స్థానిక రైతులు మంత్రికి వివరిస్తూ గోదావరి వరద సమయంలో ప్రాంతంలోని పంట పొలాలు ప్రతి ఏట ముంపుకు గురవుతున్నాయని దీనివల్ల రైతులు పెట్టుబడులు నష్టపోతున్నారని మంత్రి దృష్టికి తీసుకొచ్చారు అనంతరం మంత్రి కింజారపు అచ్చం నాయుడు మాట్లాడుతూ భారీ వర్షాలు, వరద కారణంగా నష్టపోయిన ప్రతి రైతుకు ప్రభుత్వం ఆర్థిక సహాయం అందిస్తుందన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ పి ప్రశాంతి మంత్రి కి వివరిస్తూ వర్షాలతో పాటు ప్రతి ఏడాది గోదావరి నీటిమట్టం పెరగడం వలన పొలాల్లో ఉన్న నీరు గోదావరిలోకి వెళ్ళే మార్గం లేక ముంపుకు గురవుతున్నాయ న్నారు .అదేవిధంగా సీతానగరంలో 13 వేల ఎకరాల్లో పంట వేయగా సుమారు తొమ్మిది వేల ఎకరాల్లో వరి, 300 ఎకరాల్లో కూరగాయలు పంట తోటలు ముంపుకి గురయ్యాయని వివరించారు. స్థానిక శాసనసభ్యులు మాట్లాడుతూ భారీ వర్షాల వల్ల తనకు మండలంలోని పంట పొలాలు నీట మునుగుతున్నాయని అదే సమయంలో గోదావరి నది లోనికి వర్షపు నీరు వెళ్లే పరిస్థితి లేదని ఈ ప్రాంతంలోని తొర్రేడు వద్ద రివర్స్ పంపింగ్ ప్రాజెక్టు నిర్మిస్తే ముంపు నివారణ సాధ్యమవుతుందని వివరించారు . పంట నష్టాన్ని అంచనా వేసి అనంతరం నష్టపోయిన ప్రతి రైతుకు నష్ట పరిహారం రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందని మంత్రి రైతులకు హామీ ఇచ్చారు మంత్రి వెంట రాజానగరం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ, తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ రాష్ట్ర కార్యదర్శి బొడ్డు వెంకటరమణ చౌదరి, వ్యవసాయ శాఖ కమిషనర్ ఢిల్లీ రావు, జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి ,జిల్లా జాయింట్ కలెక్టర్ ఎన్ తేజ్ భరత్, ఆర్డిఓ చైత్ర వర్షిని, వ్యవసాయ అధికారి మాధవరావు, హార్టికల్చర్ అధికారి ఏ దుర్గేష్, స్థానిక ప్రజా ప్రతినిధులు బత్తుల వెంకటలక్ష్మి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సభ్యుని ఆధార్ కార్డు జిరాక్స్, నామిని ఆధార్ కార్డు జిరాక్స్ సభ్యుని ఫోటో తో పాటు రూ.500 సభ్యత్వ రుసుముతో పాటు శాశ్వత సెల్ నంబర్ తోసభ్యత్వ నమోదు




కొత్తపేట నియోజకవర్గం కొత్తపేట విశ్వం వాయిస్ న్యూస్ : జనసేన అధినేత పవన్ కళ్యాణ్ అంటే అభిమానులకు ఆరాధ్యం. ఆయన చేపట్టే ప్రతి కార్యక్రమాన్ని అభిమానులు తమ భుజస్పందాలపై వేసుకుని తూచా తప్పకుండా అమలు చేస్తుంటారు. పవన్ కళ్యాణ్ స్థాపించిన జనసేన పార్టీ లో పనిచేసే కార్యకర్తలకు, అభిమానులకు, నాయకులకు కుటుంబ భరోసా కల్పించాలనే సదుద్దేశంతో క్రియాశీలక సభ్యత్వం తీసుకున్న ప్రతి ఒక్కరికి ఇన్సూరెన్స్ సదుపాయాన్ని కల్పించిన విషయం తెలిసిందే. ఈ ఇన్సూరెన్స్ సౌకర్యం వల్ల ఎంతో మంది ప్రమాదం బారిన పడిన వారు మరియు ప్రమాదవశాత్తు మరణించిన వారి కుటుంబాలకు భరోసా కల్పించిన విషయం వేరే చెప్పనక్కర్లేదు. గత సంవత్సరం 2023,2024 లకు గాను కొత్తపేట నియోజకవర్గ పరిధిలో ప్రమాదవశాత్తు మరణించిన కుటుంబాలకు 5లక్షల చొప్పున ఎనిమిది మందికి కలిపి 40 లక్షలు రూపాయలను నాదెండ్ల మనోహర్ చేతుల మీదుగా బాధిత కుటుంబాలకు అందజేయడం జరిగింది. అదేవిధంగా ప్రమాదవశాత్తు గాయపడి ఇబ్బందులు పడుతున్న 24 మందికి గాను 71,9,483 రూపాయలను జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి బండారు శ్రీనివాసరావు చేతుల మీదుగా అందజేయడం జరిగింది. 2024-25 సంవత్సరానికి సంబంధించి క్రియాశీలక సభ్యత్వాలు కొత్తపేట నియోజకవర్గంలో బండారు శ్రీనివాసరావు నేతృత్వంలో శర వేగంగా జరుగుతున్నాయి. ఎంతోమంది జనసైనికులు సభ్యత్వ నమోదుకు అహర్నిశలు శ్రమిస్తున్నారు. అందులో భాగంగా వక్కపట్ల చంద్రశేఖర్ పాత్ర ముఖ్యమైనది అని చెప్పుకోవచ్చు ఒకపక్క బ్రతుకు తెరువు కోసం ఏర్పాటు చేసుకున్న సెల్ షాపును నడుపుకుంటూ మరోపక్క పార్టీ బాధ్యతలను చిత్తశుద్ధితో నెరవేరుస్తూ పార్టీ పెద్దల చేత ప్రశంసలు అందుకుంటున్నారు చంద్రశేఖర్. గత ఏడాది ఈయన హయాంలో 170 క్రియాశీలక సభ్యత్వాలు చేయగా ప్రస్తుత సంవత్సరంలో ఇప్పటివరకు 240 సభ్యత్వాలను చేయించి తమ ఘనతను చాటుకున్నారు. ఆగస్టు 5వ తారీఖు వరకు సభ్యత్వ నమోదు గడువు పెంచటం తో మరింత వేగాన్ని పెంచి కొత్తపేట నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలోనిలపాలనే ఉత్సాహంతో ముందుకు సాగుతున్నారు. ప్రతి ఒక్కరూ సభ్యత్వాన్ని తప్పనిసరిగా తీసుకోవాలని ఇందుకు సభ్యుని ఆధార్ కార్డు జిరాక్స్, మరియు నామిని ఆధార్ కార్డు జిరాక్స్ సభ్యుని ఫోటో తో పాటు రూ.500 సభ్యత్వ రుసుముతో పాటు శాశ్వత సెల్ నంబర్ తో సంప్రదించాలని చంద్రశేఖర్ కోరారు.

# విశ్వ వాయిస్
అవినీతిపై- అక్షరసమరం...



కాకినాడ తూర్పు గోదావరి
డా బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ

మంగళవారం/ జూలై/30/2024

www.viswamvoice.com




# కొత్తపేటలో కొత్త టాక్స్

## ఇసుక స్టాక్ పాయింట్లలో బీ-టాక్స్ పేరుతో కొత్త దందా

## బండారు టాక్సా? బాబు టాక్సా? ప్రజలకు తెలియాలి : ధ్వజమెత్తిన చిర్ల జగ్గిరెడ్డి



**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్ :** జాయింట్ కలెక్టర్ జిల్లా స్థాయి ఇసుక కమిటీ ద్వారా ఇచ్చిన విధివిధానాలను తుంగలోకి తొక్కుతూ కొత్తపేట నియోజకవర్గంలో స్థానిక శాసనసభ్యులు కొత్త దందాకు తెరతీశారని చిర్ల జగ్గిరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా రావులపాలెం మండలం రావులపాడు పూరేటి వారి చెరువు మార్గంలో ఉన్న ఇసుక స్టాక్ యార్డ్ దగ్గర వై.సి.పి శ్రేణులు, లారీ ఓనర్లతో కలిసి చిర్ల జగ్గిరెడ్డి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికి ఆదాయం చేకూరుస్తూ ఇసుక విధానాన్ని అమలు చేసి, వరదల సమయంలో ప్రజలకు అందుబాటులో ఇసుక అందుబాటులో ఉండాలని స్టాక్ యార్డులలో ఇసుకను ఉంచితే ప్రస్తుత ముఖ్యమంత్రి సెల్ఫీల పేరుతో నానా హంగామా చేసి, ఏ విధమైన అవినీతికి పాల్పడకపోయినప్పటికీ జే-టాక్స్ అంటూ



హడావిడి చేసారని,ఇప్పుడు మీరు చేస్తున్న బి-టాక్స్ దందా గురించి మేము చెప్పట్లేదని మీ జేబు పత్రికలు ఈనాడు, ఆంధ్రజ్యోతి లలో పతాక శీర్షికలలోనే రాస్తున్నారని అన్నారు. చంద్రబాబు నాయుడు, సత్యానందరావు ఇసుక స్టాక్ దగ్గర సెల్ఫీలు దిగితే ఎందుకో అనుకున్నాం అని, ఆ ఇసుక ఎంత ఉందో చూసి బి-టాక్స్ వసూలు చేసి అమ్మేసుకోడానికి అని ఇప్పుడే అర్థం అవుతుంది అని ఎద్దేవా చేశారు. స్థానికులకు ఇసుక అందుబాటులో ఉండాలని జిల్లా అధికారులు ఇచ్చిన ఆదేశాల ప్రకారం, ముందు వచ్చిన



వారికి ముందు ఇసుక ఇవ్వాలనే నిబంధనలను పాటించకుండా, ఇసుక లారీకి బిల్లు ఇచ్చేది 4900, కానీ వసూలు చేసేది 11,000 రూపాయలు చొప్పున వసూలు చేస్తున్నారని, దీనిలో 6100 పైనే స్థానిక నాయకుల జేబులోకి వెళ్తుంది అని ఆంధ్రజ్యోతి పేపర్ లోనే రాశారని అన్నారు. ఆలమూరు మండలానికి చెందిన ఒక టీడీపీ వీరాభిమాని సాక్ష్యాత్తూ నారా లోకేష్ గారికే సామాజిక మాధ్యమాల వేదికగా చర్యలు తీసుకోవాలని విన్నవించుకున్నారని అన్నారు. ప్రస్తుత నీటిపారుదల శాఖా మంత్రి ఎన్నికల ప్రచారం సందర్భంగా నీకు 15,000, నీకు 15,000, నీకు



18,000 అంటూ మహిళా సోదరీమణుల దగ్గర ఉదరగొట్టారని, అది అమలులో లేదు కానీ ఇసుక కోసం వచ్చిన లారీల దగ్గర నీ దగ్గర 11,000 నీ దగ్గర 11,000 చొప్పున వసూలు చేస్తున్నారని ఎద్దేవా చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇప్పుడు వచ్చి ఈ స్టాక్ యార్డుల దగ్గర జరుగుతున్న దందాల గురించి కూడా సెల్ఫీలు తీసుకోవాలని సవాల్ విసిరారు. ఈ సందర్భంగా అక్కడ ఉన్న లారీ డ్రైవర్లు మాట్లాడుతూ మేము ఇక్కడికి వచ్చి లారీ లైన్లో పెట్టి 6 రోజులు అయింది అని, ఇప్పటికీ ఇసుక ఇవ్వలేదని ఆర్థికంగా చాలా నష్టపోతున్నామని వాపోయారు. ఈరోజు మేము వస్తున్నామని లోడింగ్ ఆపేశారని, ఇదే పరిస్థితి కొనసాగి స్థానికులకు పార్టీల పేరుతో వివక్ష చూపుతూ ఉంటే ఎప్పుడు లోడింగ్ ప్రారంభించినా వచ్చి ఇక్కడే రిలే నిరాహార దీక్షలు చేస్తామని హెచ్చరించారు.



## ఆ కుర్రాడు మరణించినా..

# ఇద్దరికి వెలుగునిచ్చాడు

### నేత్రదానం స్ఫూర్తికి జోహార్లర్పిస్తున్న జనాలు
### అలాంటి బిడ్డను కన్నా తల్లిదండ్రులు ధన్యులంటూ కితాబు
### ఇదే స్ఫూర్తితో నేత్రదానం ప్రోత్సహిద్దాం





**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్:** సర్వేంద్రియానం నయనం ప్రదానం అన్నారు పెద్దలు.అందుకే ఈ సాంకేతిక యుగంలో నేత్రదానం చేయండి మరొకరి జీవితానికి వెలుగు నివ్వండి అనే నినాదం జనంలోకి చొచ్చుకుపోయింది.ఐ బ్యాంకు లు విస్తృతంగా అవగాహన కల్పిస్తూ వస్తున్నాయి.రామచంద్ర పురం మండలం ఉడుముడి/కోటిపల్లి గ్రామం కి చెందిన 13 సంవత్సరాల వయసు గల కెవివి సాయి గణేష్ నేత్రదానాన్ని స్ఫూర్తిగా తీసుకుని తాను మరణించినా,ఇద్దరి జీవితాల్లో వెలుగు నింపాడు.వివరాల్లోకి వెళ్తే, రామచంద్రపురం సెంటాన్స్ గ్లోరియా ఇంగ్లీషు మీడియం స్కూల్లో 7వ తరగతి చదువుతున్న సాయి గణేష్ తల లో తెలియకుండా ఏర్పడిన రక్త ఖనిత వ్యాధి బారిన పడ్డాడు. అతడి తండ్రి సత్యనారాయణ సాధారణ కారు డ్రైవర్ గా పని చేస్తున్నారు. గత 5 నెలలుగా సాయి గణేష్ రాజమండ్రి దగ్గర బొమ్మూరు పోలీస్ స్టేషన్ లో కానిస్టేబుల్ గా పనిచేస్తున్న తన మేన మామ సోమేశ్వరరావు ఇంటి వద్ద ఉంటూ , ఒక న్యూరో హాస్పిటల్స్ లో ట్రీట్మెంట్ తీసుకున్నాడు అయినప్పటికీ ఫలితం లేకపోయింది.గంటల వ్యవధిలో ప్రాణం పోతుందని డాక్టర్లు తేల్చేసారు. చిన్నపిల్లవాడైనప్పటికీ మేనమామ చెప్పిన మాటలకి బాడీలో ఆర్గాన్స్ డొనేషన్ కి సిద్ధపడ్డాడు. దీనికి అతడి తల్లి తండ్రులు సైతం అంగీకరించారు కానీ, ఆ చిన్నవాడి ప్రాణం నిలువలేదు ఆదివారం సాయంత్రం ఏడు గంటల సమయంలో తుది శ్వాస విడిచాడు పుట్టెడు దుఃఖంలో కూడా వారు ఆ అబ్బాయి రెండు నేత్రాలను రామయ్య ఇంటర్నేషనల్ ఐ బ్యాంక్ నిడదవోలు కేరాఫ్ ఎల్వి ప్రసాద్ ఐ ఇన్స్టిట్యూట్ స్వచ్ఛంద సంస్థకు దానం చేశారు.తన బిడ్డ చనిపోయి, పుట్టెడు దుఃఖంలో ఉన్నప్పటికీ మరో ఇద్దరి చీకటి జీవితాలకు వెలుగు నింపడంలో చూపిన ఔదార్యానికి అందరూ ఫిదా అవుతున్నారు. ఆ బిడ్డను కన్న తల్లిదండ్రులకు శతకోటి వందనాలు తెలుపుతున్నారు. ఇదే స్ఫూర్తితో నేత్రదానం ప్రోత్సహించాలని కోరుతున్నారు.

## పోలీసు పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం కార్యక్రమంలో

# 35 అర్జీల స్వీకరణ

### నిర్దేశించిన సమయంలో చట్టపరిధిలో అర్జీలు పరిష్కరించాలి
### జిల్లా ఎస్పీ డి. నరసింహా కిషోర్





**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మ కంగా చేపడుతున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం" (పి.జి. ఆర్.ఎస్) కార్యక్రమాన్ని జిల్లా పోలీస్ కార్యాల యంలో జిల్లా ఎస్పీ నిర్వహించి జిల్లా నలుమూ లల నుండి వచ్చిన ప్రజల నుంచి వివిధ రకాల అర్జీలను స్వీకరించి, వారి కష్టాలను, బాధలను స్వయంగా అడిగి తెలుసుకుని, వెనువెంటనే నేరుగా సంబంధిత స్టేషన్ పోలీసు అధికారు లతో ఫోన్లో మాట్లాడి ఫిర్యాది దారుల సమస్యలను చట్ట పరిధిలో పరిష్కరించి, సత్వరమే న్యాయం చేయవలసినదిగా ఉత్తర్వులు ఇచ్చి నారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాల యంలో గల సమావేశ మందిరంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (మీకోసం) కార్యక్రమ ంలో జిల్లా ఎస్పీతో పాటుగా అడిషనల్ ఎస్పీ( అడ్మిన్) ఎస్. ఆర్. రాజశేఖర్ రాజు, జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి విజ్ఞప్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ అర్జీలకు నాణ్యతతోపాటు నిర్ధేశించిన సమ యంలో పరిష్కారానికి చర్యలు తీసుకుం టామన్నారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వివిధ సమస్యల పరిష్కారం కోసం అర్జీదారులు అందించిన వినతులను పరిశీ లించి నాణ్యతతో చట్ట పరిధిలో వాటినీ పరిష్కరించాలని సంబం ధిత అధికారులను ఆదేశించారు. నేటి పోలీసు "పి.జి.ఆర్.ఎస్" కార్యక్రమానికి 35 ఫిర్యాదులు రాగా, వీటిలో సివిల్ కేసులు, కుటుంబ సమస్యల గురించి, చీటింగ్ కేసులు, కొట్లాట కేసులు ఇతర కేసులకు సంబంధించిన ఫిర్యాదులు స్వీకరిం చడమైనది. ఈ ప్రజా సమస్యల నమోదు పరిష్కార వేదిక కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) ఎస్.ఆర్.రాజశేఖర్ రాజు, ఇన్స్పెక్టర్(ఎస్.బి) సూరి అప్పారావు, సబ్ ఇన్స్పెక్టర్ అలీ ఖాన్ పాల్గొన్నారు.

## వరద బాధితులకు ఎక్కడికి అక్కడ

# వరద సహాయక కార్యక్రమాలు



అల్లూరి జిల్లా కలెక్టర్ ఎ యస్. దినేష్ కుమార్





**చింతూరు డివిజన్, విశ్వం వాయిస్ న్యూస్ :** చింతూరు డివిజన్ లోని విఆర్ పురం మండలంలోని శ్రీరామగిరి, సీతంపేట గ్రామాలలో వరద బాధితుల యోగక్షేమాలు తెలుసుకునేందుకు కొన్ని ఇండ్లకు వెళ్లి కలెక్టర్ తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ ఎ యస్ దినేష్ కుమార్ మాట్లాడుతూ వరద ముంపునకు గురైన ప్రతి బాధిత కుటుంబాలకు ప్రభుత్వం ద్వారా నిత్యవసర సరుకులు, బియ్యం, కందిపప్పు,కూరగాయలు,టార్ పాల్స్, దోమతెరలు, టార్చ్ లైట్లు అందజేయడం జరిగిందని ఆయన తెలిపారు. నాలుగు మండలాల్లో అంటువ్యాధులు ప్రబలకుండా ఎక్కడికక్కడ పారిశుద్ధ్య కార్యక్రమాలు, ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. వరదలు తగ్గిన వెంటనే ఇండ్ల డ్యామేజీ అయినవాటిని గుర్తించేందుకు తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు. వరద బాధితుల సహాయార్థం ఎక్కడికక్కడ పడవలు ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ నాలుగు మండలాల్లో కంట్రోల్ రూమ్ లో ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. ప్రస్తుతం వరద కొద్దికొద్దిగా తగ్గుముఖం పట్టిందని ఆయన తెలిపారు. వరద ముంపునకు గురైన కొంతమంది బాధితులు తాత్కాలిక గుడారాలు వేసుకున్న ఇండ్లకు వెళ్లి వారి ఆరోగ్య పరిస్థితిలో అదేవిధంగా వారి యోగ క్షేమాలు కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. వరదలు ఎక్కువ ఉన్న గ్రామాలలో కొన్ని ఫ్లడ్ లైట్లు ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. సీతంపేట, శ్రీరామగిరి గ్రామంలోని కొంతమంది ముంపు బాధితులు టార్ ఫాల్స్ కావాలని తెలియజేయడం జరిగింది వెంటనే జిల్లా కలెక్టర్ స్పందించి ప్రేయారిటీ ప్రకారం తార్పాల్ లేని వారికి టార్పాళ్ళు ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. అదేవిధంగా రేషన్ కావాలని కొంతమంది కలెక్టర్ దృష్టికి తీసుకురావడం జరిగింది పరిశీలించి రేషన్ ఏర్పాటు చేయుటకు తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు. ముంపు బాధితులు అందరికీ క్లోరిన్ మాత్రలు ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. పోలవరం ప్రాజెక్ట్ ముంపు బాధితులకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ అమలు చేయాలని ఆయా గ్రామ ప్రజలు జిల్లా కలెక్టర్ వారి తీసుకురావడం జరిగింది. నాలుగు మండలాలలో వరద బాధితుల సహాయ సహకారాలు అందించుచున్న పడాలకు అడ్వాన్సుగా కొంత డబ్బు మంజూరు చేయాలని పడవల యాజమాన్యం జిల్లా కలెక్టర్ గారికి కోరడం జరిగింది. జిల్లా కలెక్టర్ వెంట రంపచోడవరం సబ్ కలెక్టర్ యస్. ప్రశాంత్ కుమార్, తాసిల్దార్ మౌలానా పజిల్, ఎంపీడీవో ఫణీంద్ర తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్తిపాడు చోరీలో సొత్తు స్వాధీనం



**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** ప్రత్తిపాడు ఫైర్ స్టేషన్ వీధిలో ముచ్ఛాకర్ల అప్పలస్వామి ఇంట్లో జరిగిన దొంగతనం కేసులో ఐదుగురు ముద్దాయిలను సోమవారం అరెస్ట్ చేసారు. నిందితులు చోరి చేసిన డబ్బు, బంగారాన్ని వారి నుండి స్వాధీనం చేసుకున్నారు. ప్రత్తిపాడు గ్రామం ఫైర్ స్టేషన్ ఆఫీసు వీధికి చెందిన ముచ్చుకర్ల సాయి చరణ్, ప్రత్తిపాడు గ్రామం తోట వీధికి చెందిన అలుగుల అజయ్ వెంకటేశ్వరరావు, కాకినాడ పాత బస్టాండు వీధికి చెందిన బలసాడి ధనుష్ కాకినాడ పాత బస్టాండు వీధికి చెందిన పంతాడి సత్యసాయి, ఏలేశ్వరం దిబ్బలపాలెంకు చెందిన అనమల్ గనేశ్వర్ నుంచి దొంగలించిన సొత్తు రూ. 2,50,000 విలువైన 16 కాసుల బంగారం, రూ. 3,00,000 లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ నేరంలో ప్రదాన ముద్దాయి ఫిర్యాది అన్న కొడుకు కావడం విశేషం. ఈ కేసును పర్యవేక్షించిన పెద్దాపురం డిఎస్పీ కె.లతాకుమారి, చాకచక్యంగా వ్యవహరించి కేసును చేధించిన ప్రత్తిపాడు సీ.ఐ శేఖర్ బాబు, ప్రత్తిపాడు ఎస్.ఐ పవన్ కుమార్, ఏలేశ్వరం ఎస్సై సతీష్, రౌతులపూడి ఎస్సై వెంకటేశ్వర రావులను, వారి సిబ్బందిని జిల్లా ఎస్.పి. విక్రాంత్ పాటిల్ ప్రత్యేకంగా అభినందించారు.

# సెప్టెంబర్ 14వ తేదీన లోక్ అదాలత్

**అమలాపురం, విశ్వంవాయిస్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ మరియు జిల్లా న్యాయ సేవాదికార సంస్థ వారి ఆదేశానుసారం 2024 సెప్టెంబరం 14వ తేదిన మండల లీగల్ సర్వీసెస్ కమిటి వారి ఆధ్వర్యంలో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించబడునని రెండవ అదనపు జిల్లా న్యాయ మూర్తి, చైర్మన్ మండల లీగల్ సర్వీసెస్ అథారిటీ వీ నరేష్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ జాతీయ లోక్ అదాలతో లో వివిధ కోర్టులలో పెండింగర ఉన్న సివిల్ తగాదాలు బ్యాంక్ కేసులు, చెక్ బౌన్స్ కేసులు మరియు రాజీ పడదగ్గ క్రిమినల్ కేసులు పరిష్కరించబడునని ఆయన తెలిపారు. కావున వివిధ కక్షిదారులు పెండింగ్లో ఉన్న తమ కేసులను లోక్ అదాలత్ దృష్టికి తీసుకుని వెళ్లి సుహృద్భావ వాతా వరణంలో పరిష్కరించుకుని అంతిమ తీర్పును పొందవచ్చునని ఆయన సూచించారు.కావున కక్షిదారులు అధిక సంఖ్యలో పాల్గొని 14-9-2024 ఏది నాడు 10:30 జరుగు జాతీయ లోక్ అదాలత్ లను ఆశ్రయించి ఎటువంటి ఫీజు లేకుండా ఆమోదయోగ్యమైన తీర్పును పొందాలని ఆయన సూచించారు. కక్షిదారులు ఈయొక్క జాతీయ లోక్ అదాలత్ లను సద్వినియోగం చేసుకొని తమ కేసులను పరిష్కరించుకోవల సిందిగా మండల లీగల్ సర్వీసెస్ అధారిటీ కమిటీ చైర్మన్ 2వ అదనపు జిల్లా జడ్జి అయిన వి నరేష్ ఆ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. ఈ జాతీయ లోక్ అదాలత్ లో న్యాయవాదులు పోలీసులు అధికారులు బ్యాంక్ అధికారులు, రెవెన్యూ అధికారులు అందరం పాల్గొని ఎక్కువ కేసులు పరిష్క రించుటకు సహకరించ వలసింగా ఆయన ప్రకటనలో కోరారు.

## పింఛన్ల పంపిణీలో

# లోపాలు లేకుండా చూడండి

### టిడిపి రాష్ట్రనేత ఆకుమర్తి చిన్న మాదిగ



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** కలెక్టర్లు అధికారులు సచివాలయం సిబ్బంది పంచాయతీ సిబ్బంది మండల పరిషత్ సిబ్బంది అధికారులందరూ చిత్తశుద్ధితో పనిచేసే ప్రభుత్వానికి మంచి చేయాలని టిడిపి రాష్ట్రనేత ఆకుమర్తి చిన్న మాదిగ విజ్ఞప్తి చేశారు.గత నెల ఒకటో తేదీన చాలాచోట్ల ఇంటింటికి పంపిణీ చేయకుండా ఒకే చోటకి అందర్నీ రప్పించి పింఛన్లు పంపిణీ చేశారని మళ్లీ అలాంటి ఫోటోలు పెట్టి ప్రభుత్వంపైన సోషల్ మీడియాలో బురద చల్లారని అలాంటి పరిస్థితులు లేకుండా సచివాలయం సిబ్బంది చేత జిల్లా కలెక్టర్లు కింద అధికారులకు సూచనలు ఇవ్వాలని పింఛన్లు పంపిణీ చేసేటప్పుడు ఒకే చోట ఇవ్వకుండా ప్రతి ఇంటికి అందచేయాలని పిలుపునిచ్చారు. స్వయానా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు లబ్ధిదారుడు గడప వద్దకు వెళ్లి ఉదయం ఐదు గంటలకే పింఛన్లు నేరుగా అందిస్తున్నారని అలాంటప్పుడు కింద స్థాయి అధికారులు సచివాలయం సిబ్బంది పింఛనుదారుల ఇంటికి వెళ్లి ఇవ్వకపోతే ఆ అధికారుల పైన చర్యలు తీసుకోవాలని ఎన్డీఏ కూటమి నాయకులు కార్యకర్తలు కూడా అధికారులు గమనించాలని టిడిపి రాష్ట్ర నేత ఆకుమర్తి చిన్న మాదిగ విజ్ఞప్తి చేశారు.కొందరు అధికారుల వల్ల ఎన్డీఏ కూటమికి మరియు ప్రభుత్వానికి చెడ్డ పేరు తేవాలని చూస్తున్నారని ఇలాంటి వారిపైన ఎన్డీఏ కూటమి కార్యకర్తలు నాయకులు గమనించి అప్రమత్తంగా ఉండి ప్రతి లబ్ధిదారుడికి న్యాయం చేసే విధంగా ఈ ఎన్డీఏ ప్రభుత్వం ఉన్నప్పుడు ప్రభుత్వానికి మంచి పేరు తెచ్చే విధంగా ప్రతి కార్యకర్త ప్రతి నాయకుడు ఆగస్టు ఒకటో తేదీన కష్టపడి పని చేయాలని ఆకుమర్తి ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

## వరద నీరు గ్రామాల్లోకి

# రాకుండా చర్యలు చేపట్టాలి

### ఎమ్మెల్యే ఆనందరావు



**అల్లవరం విశ్వం వాయిస్ న్యూస్ :** అల్లవరం మండలం గోడితిప్ప పంచాయతీ చివర గోపాయిలంక గోదావరి వరద నీరు డ్రైన్ లోకి రాకుండా సుయేజ్ నిర్మించాలని, పరిశీలించిన అనంతరం ఇరిగేషన్ శాఖ సూపెరడెంట్ అఫ్ ఇంజినీర్ ను ఎమ్మెల్యే ఆదేశించారు. సోమవారం అల్లవరం పర్యటనకు వచ్చిన ఎమ్మెల్యే ఆనందరావు మాట్లాడుతూ గోదావరి వరద నీరు సుయేజ్ మరామ్మతులకు గురవడం తో వరద నీరు డ్రైన్ లోకి వచ్చి గ్రామాల్లోకి వరి పంట పొలాలు మునుగుతున్నాయని అన్నారు. 2023 లో సుయేజ్ మరామ్మత్తులు కు గురయ్యాయని అప్పటి నుంచి అప్పటి ప్రజా ప్రతినిధులు డ్రైన్ శాఖ అధికారుల నిర్లక్ష్యం వల్ల డ్రైన్ నీరు గోదావరి లోకి వెళ్ళావలసి ఉండగా గోదావరి వరద నీరు డ్రైన్ లోకి, గ్రామాల్లోకి వస్తుందని, ఇంత నష్టం జరుగుతున్న అధికారులు ఏమి చేస్తున్నారని ఎమ్మెల్యే ఆనందరావు డ్రైన్ అధికారులను ప్రశ్నించారు. మరలా వరదలు వచ్చేటప్పటికి సుయేజ్ నిర్మించాలని అధికారులను ఆదేశించారు. నీటి పారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి సమస్య తీసుకెళ్తానని ప్రజలకు, రైతులకు హామీ ఇచ్చారు. ఈ సుయేజ్ నిర్మాణం విషయం జిల్లా కలెక్టర్ దృష్టిలో పెట్టాలని తహసీల్దార్ సునీల్ కుమార్ ను ఆనందరావు ఆదేశించారు.ఈ కార్యక్రమం లో టీడీపీ పార్టీ మండల అధ్యక్షులు దెందుకూరి సత్తిబాబు రాజు, ఎంపీడీఓ కృష్ణ మోహన్, డ్రైన్ శాఖ అధికారి సునీత,వ్యవసాయ శాఖ అధికారి సత్యనారాయణ, టీడీపీ నాయకులు తోట నరసింహ రావు, కొల్లు విష్ణు మూర్తి, వేగిరాజు వెంకటరాజు, సర్పంచ్ రొక్కాల విజయలక్ష్మి నాగేశ్వరావు,ఎంపీటీసీ మౌనిక, ఆర్ఐ దుర్గ శ్రీను, విఆర్ఓ లు, రైతులు, పంచాయతీ కార్యదర్సులు పాల్గొన్నారు.

## కాకినాడ రూరల్ మండల సర్వసభ్య సమావేశంలో

# ప్రోటోకాల్ ఉల్లంఘన




**కాకినాడ రూరల్, విశ్వంవాయిస్ న్యూస్:** అధికార ఉల్లంఘనలు క్షమించమని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పదేపదే చెబుతున్న క్షేత్రస్థాయిలో అది అమలు కావటం లేదు. గత వైసీపీ ప్రభుత్వం సొంత రాజ్యాంగంతో పరిపాలన చేశారని పదేపదే చెప్పే ఇరు పార్టీ అధ్యక్షులు సొంత పార్టీ నాయకులు క్షేత్రస్థాయిలో చేస్తున్న తప్పులను సరిదిద్దడంలో విఫలమవుతున్నారని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయ పడుతున్నారు. గత 2019 ఎన్నికల్లో 151 సీట్లు సాధించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకున్న వైసీపీ అధినేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ అన్ని వ్యవస్థల్లో అధికార దర్పం చూపించి ఈ 2024 ఎలక్షన్ లో ప్రజా వ్యతిరేకత మూటగట్టుకున్నారు. అదే వ్యతిరేకతతో 2024 ఎన్నికల్లో కేవలం 11 సీట్లతో మిగిలారు. ప్రతిపక్ష హోదా కూడా కోల్పోయారు. దీన్ని గమనించిన తెలుగుదేశం, జనసేన అధినాయకులు ప్రజలతో ఎలా ఉండాలి.. ఎలా నడుచుకోవాలి.. అని ప్రతిరోజు చెబుతున్నా.. కొంతమంది ఇరు పార్టీల నాయకులు అత్యుత్సాహంతో రెండు పార్టీలకు చెడ్డ పేరు తేస్తున్నారని తెలుస్తుంది. కాగా కాకినాడ రూరల్ మండల సాధారణ సర్వసభ్య సమావేశం సోమవారం జరిగింది. ఈ సమావేశంలో ప్రభుత్వ ప్రోటోకాల్ ప్రకారం మండల అధికారులు, ప్రజలచే ఎన్నుకోబడ్డ ప్రజా ప్రతినిధులు మాత్రమే పాల్గొనాలి. ముఖ్యంగా సభ వేదికపైకి వాళ్ళు మాత్రమే ఆసీనులై ఉండాలి. కానీ స్థానిక ఎమ్మెల్యేతో పాటు ఇరు పార్టీలకు చెందిన నాయకులు వేదికపై కూర్చోవడంపై పలువురు ఎంపీటీసీలు, సర్పంచులు, అధికారులు అవాక్కయ్యారు. గతంలో ఇలాంటి పరిస్థితిని ఏ మండల సర్వసభ్య సమావేశంలో ఎప్పుడూ చూడలేదని సమావేశానికి హాజరైన ఎంపీటీసీలు, సర్పంచులు గుసగుసలాడారు. అయితే కేవలం ప్రజలచే ఎన్నుకోబడ్డా ప్రజా ప్రతినిధులు మాత్రమే సభా వేదికపై ఉండాలని నియమాలున్న అక్కడ సమావేశాన్ని నడిపించే మండల పరిషత్ అధికారి మౌనం పాటించడంపై సర్వత్ర విమర్శలు గుప్పించారు. కొంతమంది ఇది మండల పరిషత్ సర్వసభ్య సమావేశమా? లేక పార్టీ మీటింగ్ జరుగుతుందా? అని ఆలోచనలో పడ్డారు. ఇలాంటి ధోరణి ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టు అని కొంతమంది ప్రజాస్వామ్య ప్రేమికులు ఆందోళనకు గురైతున్నారు. ఏది ఏమైనా ప్రభుత్వ అధికారిక సమావేశాల్లో పార్టీ నేతలకు కాకుండా ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నిక కాబడ్డ వారికి మాత్రమే అవకాశం కల్పించి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని ప్రజలు కోరుతున్నారు. దీనిపై తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, జనసేన పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ఎలాంటి చర్యలు తీసుకుంటారో.. వాళ్ల ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలకు ఎలాంటి దిశా నిర్దేశం చేస్తారో వేచి చూద్దాం.

# వరల్డ్ ఫొటోగ్రఫీ వర్క్ షాప్



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** ఫొటోగ్రాఫిక్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్ర, రాజమండ్రి ఫోటో ఆర్ట్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యాన కడియం లోని పల్ల వెంకన్న నర్సరీలో సోమవారం వరల్డ్ ఫొటోగ్రఫీ వర్క్ షాప్ నిర్వహించారు. పల్ల వీర వెంకట సత్యనారాయణ మూర్తి, పల్ల సుబ్రహమణ్యం, పల్ల గణపతి, పల్ల వెంకటేష్, పల్ల వినయకుమార్ ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు. పోర్టియేట్ టెక్నిక్స్, కాంపోజిషన్, ఎక్స్ పెరిమెంటల్ ఫొటోగ్రఫీ, మోడల్ షూట్ అంశాలపై సాగిన ఈ వర్క్ షాపులో ఫొటోగ్రఫీలో వస్తున్న ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలని సూచించారు. ఫొటోగ్రాఫిక్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్ర అధ్యక్షుడు ముసిని వెంకటేశ్వరరావు(బాబులు), సెక్రటరీ జి రామ కృష్ణంరాజు, ఆంధ్రప్రదేశ్ ఫొటోగ్రఫీ అకాడెమీ కార్యదర్శి కె సుధాకర రెడ్డి, ఫోటో ఆర్ట్ క్లబ్ కార్యదర్శి టి వీరభద్రరావు, కడియం ఫొటోగ్రఫీ అండ్ వీడియోగ్రఫీ యూనియన్ అధ్యక్షుడు బి మల్లికార్జున రెడ్డి, గౌరవ అధ్యక్షుడు ఎం లక్ష్మీనారాయణ చౌదరి, కె సుబ్రహ్మణ్యం ,రాష్ట్ర నలు మూలల నుంచి 59మంది మెంబర్స్ హాజరయ్యారు. అందరికీ పార్టిసిపేషన్ సర్టిఫికెట్స్ అందజేశారు.

## ఖజానా ఖాళీ చేసిన వైసీపీ నేతలకు

# గగ్గోలు పెడుతున్నారు

### సూపర్ సిక్స్ పథకాలు అమలుపై ప్రజలకు నమ్మకం ఉంది
### ముత్యాల బాబ్జి జిల్లా టీడీపీ అధికార ప్రతినిధి

**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్ :** ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగా కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలు ఆరింటిని ఒక్కొకటిగా అమలు చేయడానికి ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్తుంటే,ఖజానా ఖాళీ చేసి రాష్ట్రాన్ని రాబందులుగా పీక్కుతున్న వైసీపీ నేతలకు పథకాలు అమలు కావడం ఇష్టం లేక గగ్గోలు పెడుతున్నారు. తెలుగుదేశం, జనసేన, బిజెపి పార్టీలు ఇచ్చిన హామీలు అమలకు ముందుకు వెళ్తున్నారు.ఇచ్చిన మాట మీద నిలబడే పెంచిన దానితో కలిపి ఈనెలలో వృద్దులుకు పెన్షన్ ఏడు వేల రూపాయలు, దివ్యాంగులకు రూ.6,000 అందించి మాట నిలబెట్టుకుంది.రైతు భరోసా, మత్స్యకార భరోసా,నిరుద్యోగ భృతి,మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు పంపిణీకి ప్రభుత్వం సిద్ధమవుతోంది మత్స్యకారులకు నష్టం కలిగించే 217 జీవోను రద్దు చేసింది.రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం వచ్చి 46 రోజులైనా దాటకముందే 46 నెలలు అయినట్లుగా మాజీ ఎమ్మెల్యే హైరానా పడుతున్నారు. సంపద సృష్టించడం చంద్రబాబుకే సాధ్యం అప్పులు తేవడం మాత్రమే జగన్మోహన్ రెడ్డికి తెలుసు.ఇది రాష్ట్ర ప్రజలందరూ గమనించినందుకే ఎన్నికల్లో కూటమి ప్రభుత్వానికి పట్టం కట్టారు బాధ్యతాయుతమైన ప్రతిపక్షంగా ఓర్మితో సమస్యలపై స్పందించాలి కానీ అడ్డగోలు మాటలతో ఆరోపణలు చేయడం సరికాదు అని ముత్యాల బాబ్జి జిల్లా టీడీపీ అధికార ప్రతినిధి తెలియజేశారు.

## 4న చౌడేశ్వరిదేవి

# అమ్మవారి జయంతోత్సవాలు



**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ న్యూస్:** రాజమండ్రి దేవాంగ సంక్షేమ సంఘం,శ్రీ ఉమా రామలింగేశ్వర స్వామి కళ్యాణ మండపం సంయుక్త ఆధ్వర్యంలో ఆషాడ బహుళ అమావాస్య పర్వదినమును పురస్కరించుకొని వచ్చేనెల ఆగస్టు 4వ తేదీ ఆదివారం ఉదయం 6:00 గంటల నుండి దేవాంగ కులవేలుపు శ్రీ శ్రీ శ్రీ చౌడేశ్వరీదేవి అమ్మవారి జయంతి మహోత్సవాలు స్థానిక జాంపేటలోని శ్రీ ఉమా రామ లింగేశ్వరస్వామి కళ్యాణ మండపంలో నిర్వహిస్తున్నట్లు రాజ మండ్రి దేవాంగ సంక్షేమ సంఘం అధ్యక్షులు రొబ్బి విజయ శేఖర్, కళ్యాణ మండపం అధ్యక్షులు గంపా సోమలింగేశ్వర రావు, ప్రధాన కార్యదర్శి కాలెపు సత్యనారాయణమూర్తిలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఉదయం 6:30 గంటలకు సుప్రభాత ప్రార్థన, 7 గంటలకు గణపతి పూజ, 8 గంటలకు అమ్మవారి అర్చన, మధ్యాహ్నం 1 గంటకు అమ్మవారి అన్న సమారాధన, సాయంత్రం 4 గంటలకు అమ్మవారి ఊరేగింపు జరుగుతుందని, అమ్మవారి కుంకుమ పూజలో పాల్గొనే దేవాంగ మహిళలు ముందుగా జాంపేట కళ్యాణ మండపంలో పేర్లు నమోదు చేసుకోవాలని, సమయపాలన పాటించి సమయానికి వచ్చి నిబద్ధతతో పూజ చేసే వారు మాత్రమే పేర్లు నమోదు చేసుకోవాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాంగ కులస్తులంతా పాల్గొనాలని వారు పిలుపునిచ్చారు.

# 30 సంవత్సరాలు ఉపాధ్యాయులుగా పనిచేసిన నేపథ్యాన్ని పద్మావతి శతజయంతికి కుటుంబ సభ్యుల వితరణ

### వివిధ సేవా కార్యక్రమాలు





**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్ :** విశ్రాంత ఉపాధ్యాయిని అద్దంకి పద్మావతి శతజయంతిని పురస్కరించుకుని తనయుడు, ప్రియదర్శినీ బాలవిహార్ కరస్పాండెంట్,అద్దంకి బుద్ధచంద్రదేవ్ కుటుంబసభ్యుల సహకారంతో పలు కార్యక్రమాలు చేసారు. ముందుగా అమ్మకు ఇష్టమైన మొక్కల మధ్య వారి తల్లిదండ్రుల చిత్రపటాన్నుంచి అంజలి ఘటించారు.దీనికోసం 10,000/- రూపాయలతో నర్సరీ నుండి వివిధ రకాల మొక్కలు, కుండీలు ప్రత్యేకంగా తెచ్చారు.తండ్రి విశ్రాంత ఉపాధ్యాయుడు,కవి, బహుభాషావేత్త కీ?శే?అద్దంకి కేశవరావు 1976లో స్థాపించిన ప్రియదర్శినీ బాలవిహార్ లో నర్సరీ నుండి 2వ తరగతి వరకు పిల్లలకు పలకలు, 3వ తరగతి నుండి 10వ తరగతి వరకు పిల్లలకు రైటింగ్ ప్యాడ్స్ 16,300/- లతో పంచారు. 'ప్రియదర్శినీ సిబ్బందికి 1000/- రూపాయల చొప్పున, ఆటోలలో పిల్లలను తీసుకువచ్చే డ్రైవర్లకు, స్కూలులో కరెంట్ పని చేసేవారికి 500/- రూపాయల చొప్పున 22,000/- నగదును పంచారు. వాడపాలెం జెడ్పిపి హైస్కూలులో స్కూల్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న పద్మావతి కోడలు గౌరీకృష్ణ తన అత్త శతజయంతిని పురస్కరించుకుని శిక్షా సప్తాహ్ తిథి భోజనానికి అదనంగా పిల్లలందరికీ 5,000/- రూపాయలతో 500 లడ్డూలు ఏర్పాటుచేసారు.తన అత్త మామలిద్దరూ ఇదేస్కూలు హయ్యర్ ఎలిమెంటరీ స్కూలుగా ఉన్నప్పుడు 1946 నుండి 1965 వరకు పనిచేసారని వారి పేర్లు అద్దంకి పద్మావతి,అద్దంకి కేశవరావులని ఆమె అన్నారు. తమ తల్లిదండ్రులు వాడపాలెం,కొత్తపేటలలో దాదాపు 30 సంవత్సరాలు ఉపాధ్యాయులుగా పనిచేసిన నేపథ్యాన్ని ప్రియదర్శినీ కరస్పాండెంట్ అద్దంకి బుద్ధ చంద్రదేవ్ తెలియచేశారు. తల్లి శతజయంతిని పురస్కరించుకుని కొత్తపేట మండల విద్యాశాఖ కార్యాలయంలో 41,800/- రూపాయలతో ఏ.సీ.ని ఏర్పాటుచేసామన్నారు. మండల విద్యాశాఖాధికారి -1 మట్టపర్తి హరిప్రసాద్ అనుమతిని పొందామని అద్దంకి బుద్ధచంద్రదేవ్ అన్నారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారిణి -2 కుంచె లీలావతి, ప్రియదర్శినీ విద్యా సంస్థల అకడమిక్ డైరెక్టర్ అద్దంకి సాహిత్య, మండల విద్యాశాఖ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# 29 గ్రామాల కోసం ఒక రాష్ట్రానికి రాజధానా !

### ఆంధ్రప్రదేశ్ కు రాజధాని కావాలి.. అమరావతి అంటూ ఆంధ్రుల దృష్టి మళ్లింపు.. ప్రత్యేక హొదా,విభజన హామీలను అటకెక్కింది
### కేంద్రబడ్జెట్ లో చెప్పిన 15 వేల కొట్లు అన్ని జిల్లాల అభివృద్ధి కి కేటాయించాలి
### రాజధాన్ని అభివృద్ధి చేసుకుంటూనే జిల్లాల అభివృద్ధిని సాధించాలి : మేడా శ్రీనివాస్ ఆవేదన

**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** అప్పుల భారం అన్ని జిల్లాల ప్రజలకును అభివృద్ధి మాత్రం 29 గ్రామాలకా ! అని రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ (అర్పిసి) ప్రధాన కార్యాలయంలో జరిగిన పార్టి వారాంతపు సమావేశంలో అర్పిసి వ్యవస్తాపక అధ్యక్షులు మేడా శ్రీనివాస్ సూటిగా ప్రశ్నించారు. ఆంధ్రప్రదేశ్ లో గల అన్ని ప్రాంతాల ప్రజలకు మేలు చేకూరే విధంగా మన రాష్ట్రానికి ఒక అద్భుతమైన రాజధాని నిర్మాణం జరగాలని , ఆ దిశ గా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆలోచన చేయాల్సిన తరుణం వుందని , ఏదో ఒక్క అనుకూలమైన అంశాన్ని చూపించి మొండి వాదనతో అమరావతి రాజధాని అంటు రాజకీయ ఆధిపత్యాన్ని రంగరించ కూడదని , అన్ని వసతులు, సౌకర్యాలు, పర్యావరణ అనుకూలతలను , భవిష్యత్ పర్యాటక అభివృద్ధిని, ఉద్యోగ ఉపాధి అవకాశాల అనుకూలతలు , విదేశీ, స్వదేశీ వ్యాపార, వాణిజ్య అవకాశాలు, గోదావరి , సముద్ర మార్గాల భవిష్యత్ అవసరాలు,భావితరాల భద్రత, భవిష్యత్తును , మరి ముఖ్యంగా భద్రతా ప్రమాణాలను అంచనాలను వేస్తు మరో 100 ఏళ్లుకు చెక్కు చెదరని బలమైన నిర్మాణ చర్యలు చేపట్టాలని ఆయన పేర్కొన్నారు. ఎంతో దైవ శక్తి గల విజయవాడ ప్రాంతం , అమరావతి ప్రజలు రాజకీయ కుట్రదారుల కుట్రలను తిప్పి కొట్టె విధంగా ఆలోచించ గలరని ఆయన విజ్ఞప్తి చేస్తున్నారు. రాజకీయ ఆర్థిక దోపిడీకి మార్గం చేసుకోవటానికే అమరావతి రాజధాని అంటు



ఇప్పటికి 12 వేల కోట్లు పై బడి ప్రజా ధనాన్ని సొంత మార్గాలకు దారి చేసుకున్నారని, అమరావతి పేరుతొ ఆంధ్రప్రదేశ్ హక్కులను, ఆత్మ గౌరవాన్ని మోడీ సర్కార్ కు మన పాలకులు తాకట్టు పెడుతున్నారని, ప్రత్యేక హొదా, విభజన హామీలను సాధించుకోనన్నాళ్ళు ఆంధ్రప్రదేశ్ భవిష్యత్ లేదని , మోడీ సర్కార్ రాజకీయ ఆధిపత్యాన్ని సాశించటం కోసం మన రాష్ట్రానికి అప్పులు ఇస్తు మన శ్రమను దోచుకుంటున్నారని , మన రాష్ట్రానికి కేంద్రం నుండి రావాల్సినవి సాధించకుండా మన హక్కుల కోసం మన పాలకులు ఎన్నడు ప్రశ్నించ కుండా కేంద్రం అప్పులు ఇస్తు సహకరిస్తుందని చంకలు గుద్దుకోవటం మానసిక రోగుల పాలనను తలపిస్తుందని , అమరావతి నిర్మాణానికి అంటు కేంద్ర బడ్జెట్ ప్రసంగంలో నిర్మలా సీతా రామన్ ఆంధ్రప్రదేశ్ 15 వేల కోట్లు ఋణము గా ఇప్పించి అండగా నిలుస్తాము అని తోడేలు కబుర్లు చెప్పారని , 29 గ్రామాల రాజధానిగా ప్రచారం జరుగుతున్న అమరావతి కోసం 12 వేల కోట్లు ఖర్చు చేసి ఆ అప్పు రాష్ట్ర ప్రజల నెత్తిపై రుద్దటం అన్యాయమైన చర్య అని , 15 వేల కోట్ల అప్పు ఋణంను రాష్ట్రం లో గల అన్ని జిల్లాల అభివృద్ధికి ఉపయోగించాలని , ఒక గొప్ప రాజధాని నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం బారి నిధులను కేటాయించాలని , రాజధాన్ని అభివృద్ధి చేసుకుంటూనే ఆంధ్రప్రదేశ్ లో గల అన్ని జిల్లాలను అభివృద్ధి చేయాలని , అమరావతి రాజధాని కుట్రను ఆంధ్రులు వ్యతిరేకించక పోతే మరో 5 తరాల భవిష్యత్ ను బుగ్గి చేసిన వాళ్ళ మవుతామని, మన రాష్ట్రాన్ని కాపాడుకోవటానికి రాష్ట్ర ప్రజలు సమయత్తం కావాలని ,అందు కోసం అన్ని వర్గాల ప్రజలు జై ఆంధ్రప్రదేశ్ .. సేవ్ ఆంధ్రప్రదేశ్ ఉద్యమంలో భాగస్వాములు కావాలని అర్పిసి అధ్యక్షులు మేడా శ్రీనివాస్ పిలుపు నిచ్చారు. సభకు అర్పిసి సీనియర్ సెక్యులర్ పెండ్యాల కామరాజు అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో అర్పిసి సెక్యూలర్స్ సర్వశ్రీ సిమ్మా దుర్గారావు, ఎండి హుస్సేన్, సుంకర వెంకట భాస్కర రంగారావు, వర్ధనపు శరత్ కుమార్, కారుమూరి యుగంధర్, గుడ్ల సాయి దుర్గా ప్రసాద్, బసా సోనియా , సమ్మంగి శివ ప్రసాద్, దండా శ్రీనివాస్ , మాసా అప్పాయమ్మ , అడపా శేషగిరి, లంక వీర వెంకట సత్యనారాయణ, మాసా సుభద్ర, పసుపులేటి వీర్రాజు తదితరులు పాల్గొన్నారు.

## ముందు వచ్చిన వారికి ముందు ఇసుక ఇవ్వాలనే నిబంధనలను

# పాటించకుండా కొత్తపేటలో కొత్త టాక్స్

### ధ్వజమెత్తిన చిర్ల జగ్గిరెడ్డి



**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్ : కొత్తపేట నియోజక వర్గం** జాయింట్ కలెక్టర్ జిల్లా స్థాయి ఇసుక కమిటీ ద్వారా ఇచ్చిన విధివిధానాలను తుంగలోకి తొక్కుతూ కొత్తపేట నియోజకవర్గంలో స్థానిక శాసనసభ్యులు కొత్త దందాకు తెరతీశారని చిర్ల జగ్గిరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా రావులపాలెం మండలం రావులపాడు పూరేటి వారి చెరువు మార్గంలో ఉన్న ఇసుక స్టాక్ యార్డ్ దగ్గర వై.సి.పి శ్రేణులు, లారీ ఓనర్లతో కలిసి చిర్ల జగ్గిరెడ్డి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికి ఆదాయం చేకూరుస్తూ ఇసుక విధానాన్ని అమలు చేసి, వరదల సమయంలో ప్రజలకు అందుబాటులో ఇసుక అందుబాటులో ఉండాలని స్టాక్ యార్డు లలో ఇసుకను ఉంచితే ప్రస్తుత ముఖ్యమంత్రి సెల్ఫీల పేరుతో నానా హంగామా చేసి, ఏ విధమైన అవినీతికి పాల్పడకపోయిన ప్పటికీ జే-టాక్స్ అంటూ హడావిడి చేసారని, ఇప్పుడు మీరు చేస్తున్న బీ-టాక్స్ దందా గురించి మేము చెప్పట్లేదని మీ జేబు పత్రికలు ఈనాడు, ఆంధ్రజ్యోతిలలో పతాక శీర్షికలలోనే రాస్తున్నా రని అన్నారు. చంద్రబాబు నాయుడు, సత్యానంద రావు ఇసుక స్టాక్ దగ్గర సెల్ఫీలు దిగితే ఎందుకో అనుకున్నాం అని, ఆ ఇసుక ఎంత ఉందో చూసి బీ-టాక్స్ వసూలు చేసి అమ్మేసుకోడానికి అని ఇప్పుడే అర్థం అవుతుంది అని ఎద్దేవా చేశారు. స్థానికులకు ఇసుక అందుబాటులో ఉండాలని జిల్లా అధికారులు ఇచ్చిన ఆదేశాల ప్రకారం, ముందు వచ్చిన వారికి ముందు ఇసుక ఇవ్వాలనే నిబంధనలను పాటించకుండా,ఇసుక లారీకి బిల్లు ఇచ్చేది 4900,కానీ వసూలు చేసేది 11,000 రూపాయలు చొప్పున వసూలు చేస్తు న్నారని, దీనిలో 6100 పైనే స్థానిక నాయకుల జేబులోకి వెళ్తుంది అని ఆంధ్రజ్యోతి పేపర్ లోనే రాశారని అన్నారు. ఆలమూరు మండలానికి చెందిన ఒక టీడీపీ వీరాభిమాని సాక్ష్యాత్తూ నారా లోకేష్ కే సామాజిక మాధ్యమాల వేదికగా చర్యలు తీసుకోవాలని విన్నవించుకున్నారని అన్నారు. ప్రస్తుత నీటిపారుదల శాఖా మంత్రి వర్యులు ఎన్నికల ప్రచారం సందర్భంగా నీకు 15,000, నీకు15,000,నీకు 18,000 అంటూ మహిళా సోదరీమణుల దగ్గర ఉదరగొట్టారని, అది అమలులో లేదు కానీ ఇసుక కోసం వచ్చిన లారీల దగ్గర నీ దగ్గర 11,000 నీ దగ్గర 11,000 చొప్పున వసూలు చేస్తున్నారని ఎద్దేవా చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇప్పుడు వచ్చి ఈ స్టాక్ యార్డుల దగ్గర జరుగుతున్న దందాల గురించి కూడా సెల్ఫీలు తీసుకోవాలని సవాల్ విసిరారు. ఈ సందర్భంగా అక్కడ ఉన్న లారీ డ్రైవర్లు మాట్లాడుతూ మేము ఇక్కడికి వచ్చి లారీ లైన్లో పెట్టి 6 రోజులు అయింది అని, ఇప్పటికీ ఇసుక ఇవ్వలేదని ఆర్థికంగా చాలా నష్టపోతున్నామని వాపోయారు. ఈరోజు మేము వస్తున్నామని లోడింగ్ ఆపేశారని, ఇదే పరిస్థితి కొనసాగి స్థానికులకు పార్టీల పేరుతో వివక్ష చూపుతూ ఉంటే ఎప్పుడు లోడింగ్ ప్రారంభించినా వచ్చి ఇక్కడే రిలే నిరాహార దీక్షలు చేస్తామని హెచ్చరించారు.

## గుర్రపుశాల ఎస్సీపాలెంలో నీటి కష్టాలు

# 200 కుటుంబాలకు ఒకే ఒక్క బోరు

### నిలిపివేసిన



**యర్రగొండపాలెం విశ్వం వాయిస్:** యర్రగొండపాలెం మండలంలోని గుర్రపుశాల ఎస్సీ కాలనీ తాగునీటి కోసం దళితులు పొలం బాట పడుతున్నారు. మహిళలు, పిల్లలు, వృద్ధులు కూలీ పని వదిలేసి తాగునీటి కోసం పరుగులు పెడుతున్నారు. ఆ కాలనీలో 200 కుటుంబాల దళితులు నివసిస్తున్నారు. వారి నీటి అవసరాల కోసం చర్చి సమీపంలో ఒక డీప్బోరు వేశారు. అయితే భూగర్భ జలాలు అడుగంటి పోవడంతో ఆ డీప్ బోరులో గతుకుతూ గుక్కెడు చొప్పున నీళ్లు వస్తున్నాయి. బిందె నిండడానికి గంట సమయం పడుతుంది. దీంతో ఏమి చేయాలో అర్థంకాక మహిళలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

**నిలిపివేసిన ట్యాంకర్లు :** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో ఈ నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా వైసీపీ అభ్యర్థి గెలిచినప్పటికీ టిడిపిదే హవా నడుస్తోంది. దీంతో గతంలో కాలనీకి నీటి సరఫరా కోసం పెట్టిన ట్యాంకర్లను నిలిపివేశారు. టిడిపి వారు ట్యాంకర్లు పెట్టుకునేందుకు సమాయత్తమవుతున్నారు. ఈ క్రమంలో నీళ్లు తాము తోలాలంటే తాము తోలాలంటూ పోటీలు పడ్డారు. దీంతో ట్యాంకర్ల ఏర్పాటులో జాప్యం జరుగుతుంది. ఫలితంగా ప్రజలు నీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి నెలకొంది.

## దుర్గా ఈష చైనాలో ఏషియన్ గేమ్‌కు

# ఎంపికవ్వడం హర్షణీయం

### ప్రభుత్వం తరపున సహాయానికి కృషి చేస్తా అని ఎమ్మెల్యే వాసు



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** ఆగష్టు 20 తేదీ నుండి చైనాలో జరిగే అండర్ 17 బ్యాడ్మింటన్ ఏషియన్ ఛాంపియన్ షిప్ ఎంపికయిన రాజమండ్రికి చెందిన కాండ్రపు దుర్గా ఈష అంతర్జాతీయంగా రాణించి నగరానికి మంచి పేరు తీసుకురా వాలని రాజమహేంద్రవ రం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) ఆకాంక్షించారు. అండర్ 17 ఏషియన్ బ్యాడ్మింటన్ ఏషియన్ ఛాంపియన్ షిప్ ఎంపికైన దుర్గా ఈషకు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా సహాయ సహకారాలు అందించేందుకు కృషిచేస్తామని హామీ ఇచ్చారు. స్థానిక నారాయణపురం సిటీ బాడ్మింటన్ స్టేడియంలో దుర్గా ఈషను ఆదివారం ఘనంగా సత్కరించారు. ఎమ్మెల్యే ఆదిరెడ్డితో పాటు ట్రిప్స్ స్కూల్ అధినేత బాల త్రిపుర సుందరి, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కాశి నవీన్, నగర అధ్యక్షుడు రెడ్డి మణి, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నర్సిపల్లి హారిక, టీడీపీ నాయకులు మరుకుర్తి రవియాదవ్, యిన్నమూరి దీపు, శెట్టి జగదీష్, మాటూరి సిద్ధార్థ, ఉప్పులూరి జానకిరామయ్య, నక్కా దేవీవరప్రసాద్, కేశవభట్ల చారిటబుల్ ట్రస్ట్ అధినేత కేశవభట్ల శ్రీనివాస్ తదితరులు ఆమెను దుశ్శాలువా, జ్ఞాపికతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వాసు మాట్లాడుతూ నగరానికి చెందిన దుర్గా ఈష చైనాలో జరిగే ఏషియన్ గేమ్ కు ఎంపికవ్వడం హర్షణీయమన్నారు. ప్రభుత్వంతో పాటు భవానీ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా కూడా తమ వంతు సాయం అందిస్తామన్నారు. ఈషతో పాటు తల్లితండ్రులను కూడా అభినందించారు. ట్రిప్స్ ద్వారా ఆర్థిక సాయం చెక్కును అందచేసారు. దుర్గా ఈష మాట్లాడుతూ 2028లో జరిగే ఒలింపిక్స్లో పాల్గొనాలనే లక్ష్యంతో బ్యాడ్మింటన్ సాధన చేస్తున్నట్టు తెలిపింది. తనకు సహకరిస్తున్న తల్లితండ్రులు,కోచ్లకు కృతజ్ఞతలు తెలియ చేసింది. కార్యక్రమంలో తండ్రి రాజారెడ్డి, కోచ్లు విజయ్, భద్రం, రుద్రకుమార్, సిటీ బ్యాడ్మింటన్ కోర్టు ప్లేయర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సంయుక్త కార్యదర్శి మణికంఠరెడ్డి, క్రీడాకారులు, వారి తల్లితండ్రులు పాల్గొన్నారు.

## వరద ప్రభావిత ప్రాంతాలను పరిశీలించిన

# ప్రజా ప్రతినిధులు, అధికారులు



**అల్లవరం విశ్వం వాయిస్ న్యూస్ :** అల్లవరం మండలం బోడసకుర్రు గ్రామ పంచాయతీ పరిధిలో "వరద" ముంపు కారణంగా గ్రామంలో ఇతర ప్రాంతాలు అయిన బోడసకుర్రు పాలెం,వినాయకుడి గుడి వెనక, జగనన్న కాలనీ, కంసాల మామిడి ఏరియాలలో ముంపుకు గురైన ఇళ్లను తహసీల్దార్ సునీల్ కుమార్, సర్పంచ్ రొక్కాల విజయలక్ష్మి పరిశీలించడం జరిగింది. వీరితో పాటు గా పంచాయతీ కార్యదర్శి సింగంపల్లి దుర్గా శ్రీను, గ్రామపం చాయతీ సిబ్బంది గ్రామ రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

# పి.ఎం.పోషన్ కార్యక్రమంలో భాగంగా జితేంద్ర సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్కూల్ విద్యార్థులకు స్వీట్స్, పండ్లు పంపిణీ



**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్** కొత్తపేట పి.ఎం పోషన్ కార్యక్రమంలో భాగంగా జితేంద్ర సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం కొత్తపేట బాయ్స్ హై స్కూల్ లో విద్యార్థులకు స్వీట్లు, ఫ్రూట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా హెచ్.ఎం ఆర్. రామకృష్ణ మాట్లాడుతూ నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ కార్యక్రమం నాలుగు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా రోజూ ఏర్పాటు చేసే భోజనం కాకుండా డోనర్స్ తో స్వీట్స్, పండ్లు ఇవ్వమని కోరగా కొత్తపేట కు చెందిన జితేంద్ర సేవా ఫౌండేషన్ స్పందించి 380 మంది విద్యార్థులకు పండ్లు, స్వీట్లు పంపిణీ చేసి నందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జితేంద్ర సేవా ఫౌండేషన్ చైర్మన్ మట్టపర్తి జితేంద్ర కుమార్, పాఠశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ బి.శ్రీనివాస్, సేవా ఫౌండేషన్ సభ్యులు గంగుమళ్ళ రాజు, బొక్కా కిరణ్ బాబు, షేక్ అబ్దుల్ సత్తార్, బి.బాబ్జి తదితరులు పాల్గొన్నారు.

# పరిశ్రమలు ఏర్పాటు చేస్తే యువతకు ఉపాధి అవకాశాలు కల్పించవచ్చు

### పరిశ్రమలు నెలకొల్పేందుకు మా ప్రాంతం అనుకూలమైంది
### కేంద్ర పరిశ్రమల శాఖ మంత్రి తో కొత్తపేట ఎమ్మెల్యే బండారు



**కొత్తపేట, విశ్వంవాయిస్ న్యూస్ :**మా ప్రాంతంలో పరిశ్రమలు నెలకొల్పేందుకు వాతావరణ పరిస్థితులతో పాటు అనుకూలమైన ప్రాంతమని, అలాగే మానవ వనరులు సమృద్ధిగా ఉన్నాయని,ఈ ప్రాంతంలో పరిశ్రమలు నెలకొల్పేందుకు తమ సహాయ సహకారాలు అందించాలని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. కేంద్ర భారీ పరిశ్రమలు, ఉక్కు శాఖ సహాయ మంత్రి, నరసాపురం ఎంపీ భూపతి రాజు శ్రీనివాస్ వర్మను అధికారిక పర్యటనలో భాగంగా హైదరాబాద్ వచ్చిన ఆయనను కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు మర్యాదపూర్వకంగా కలుసుకుని పుష్పగుచ్ఛం అందించారు. గత ఐదేళ్లుగా ఈ ప్రాంతం చాలా వెనుకబడిందని,ఉపాధి అవకాశాలు లేక వేరే రాష్ట్రాలకు వలస వెళుతున్నారని,తమ సహకారాలతో ఈ ప్రాంతంలో పరిశ్రమలు ఏర్పాటు చేస్తే యువతకు ఉపాధి అవకాశాలు కల్పించవచ్చని,ఆ దిశగా ఈ ప్రాంత అభివృద్ధికి తమ సహకారాలు అందించాలని ఎమ్మెల్యే బండారు కోరారు. బండారు అభ్యర్థనకు సానుకూలంగా స్పందించిన కేంద్ర మంత్రి ఈ ప్రాంతానికి పరిశ్రమలను తీసుకొచ్చేందుకు తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. బండారు కేంద్రం మంత్రిని అభినందించారు.

## వేములపాలెంలో తాటాకిల్లు

# వ్యవసాయ సామాగ్రి దగ్ధం



**ప్రత్తిపాడు,విశ్వం వాయిస్ న్యూస్ :** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం వేములపాలెం గ్రామంలో ఓ రైతు నివాసం ఉంటున్న తాటాకిల్లుతో పాటు మరో మూడు పాకలకు గుర్తు తెలియని దుండగులు అర్ధరాత్రి సమయంలో నిప్పు అంటించారు. విషయం తెలిసికున్న గ్రామ సర్పంచ్ వనపర్తి నాగేశ్వరరావు,టిడిపి రాష్ట్ర యువత కార్యదర్శి లొండ లోవరాజు,స్థానిక వీఆర్వో దేవుడు సంఘటనా స్థలానికి చేరుకుని బాధితులని ఓదార్చి వివరాలు సేకరించిన అనంతరం లొండా లోవరాజు మాట్లాడుతూ ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా విషయం తెలుసుకుని సంఘటనా స్థలానికి వెంటనే వెళ్లాలని ఆదేశించారని,సంఘటనా స్థలానికి వెళ్లేసరికి తీవ్ర నష్టం వాటిల్లిందని, పసుగ్రాసం,గడ్డి వాము,20 బస్తాలు పంటల ఎరువులు,ఎడ్ల బండి,వరికోత మిషను సామాగ్రితో పాటు పలు వ్యవసాయ పనిముట్లు దగ్దం అయ్యాయని మీడియాకి తెలియచేశారు. వీఆర్వో దేవుడు మాట్లాడుతూ ఈ ఘటనలో సుమారు 5 లక్షల రూపాయల మేర ఆస్తి నష్టం వాటిల్లిందని అంచనా వేస్తున్నామని,తహసీల్దార్, కలెక్టర్ వారికీ సమాచారం అందించి బాధితులకి న్యాయం జరిగేలా చూస్తామన్నారు.

# శిలాఫలకం ధ్వంసం దారుణం

### దుండగులపై తక్షణం చర్యలు చేపట్టాలి అని బిల్డర్ చిన్న డిమాండ్



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** స్థానిక 28వ వార్డులో 20లక్షల రూపాయల తో డ్రైనేజి పనుల కోసం వేసిన శిలా ఫలకాన్ని దుండగులు పగులగొట్టారని వైసిపి నాయకుడు బిల్డర్ చిన్న ఆరోపించారు. మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్ ఇక్కడ సిమెంట్ రోడ్డుకు 35లక్షలు, డ్రైనేజీకి 20లక్షలు మంజూరుచేయించి పనులు చేపట్టారని ఆయన తెలిపారు. వైసిపి ప్రభుత్వంలో మంత్రిగా వ్యవహరించిన చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ, అప్పటి కలెక్టర్ డా మాధవీలత తదితరులతో వేయించిన శిలాఫలకాన్ని పగులగొట్టడం శోచనీయమని ఆయన పేర్కొన్నారు. సదరు శిలాఫలకం దగ్గర సోమవారం ఆయన నిరసన వ్యక్తంచేస్తూ, అర్ధరాత్రి వేళ దొంగతనంగా వచ్చి శిలాఫలకం ధ్వంసం చేయడం సమంజసమా అని ఆయన ప్రశ్నించారు. ఈ ఘటనపై వార్డు ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారని అన్నారు. శిలాఫలకాలు ధ్వంసం చేసే చర్యలు దారుణమన్నారు. తక్షణం దుండగులను గుర్తించి, తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు. తగు చర్యలు తీసుకోకపోతే వార్డులోని వెయ్యి మంది ప్రజలతో రోడ్డెక్కి ఆందోళనకు దిగుతామని ఆయన ప్రకటించారు. నిరసనలో జె సి ఎస్ కొప్పినిడి ప్రసాద్ (రాజామౌళి),దారపు రామకృష్ణారెడ్డి,బూర కనక లింగేశ్వరరావు, దొడ్డి శ్రీను, కుర్రలయ్య ,కమలాకర్ ,రమణ, మహాలక్ష్మి ,అర్జున్ రాయ్, భువనేశ్వర్రావు, గౌరీ శంకర్రావు, శంకు సత్తిబాబు ,రమణ, సూర్య మోహన్ ,విజయ్ కుమార్, బొడ్డు నరేష్ ,దినేష్, గణేష్ ,శంకర్, నీలేకర్ తదితరులు పాల్గొన్నారు.

# తల్లి తర్వాత తల్లి గోమాత-తోట



**ఏలేశ్వరం, విశ్వం వాయిస్ న్యూస్ :** ఏలేశ్వరం,మండలంలోని ఎర్రవరం గ్రామంలో శ్రీ సరస్వతి శిశు మందిర్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో సమరసత సేవా ఫౌండేషన్ గోదావరి జోన్ ధర్మ ప్రచారకులు గోవులను సంరక్షించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో తోట జగన్నాథం మాట్లాడుతూ తల్లి తరువాత మాత గోమాత అని,తల్లిపాలు అమృతం లాంటివని అటువంటి పాలు ఆవు మాత్రమే ఇస్తుందన్నారు. డబ్బా పాలు విషం లాంటివేనని విదేశీ సంస్కృతి డబ్బాపాలతో సమానమని ఆవులను పాలు గురించి సంరక్షించాలని, మాంసం గురించి కాదు అని ఆయన వివరించారు. భారతీయ సంస్కృతి సంప్రదాయాల్లో గోవుకు విశిష్ట స్థానం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ధర్మ ప్రచారక్ పడాల రాము,జిల్లా సహకన్వీనర్ కంబాల నారాయణరావు,కొప్పన కోటేశ్వరరావు, మజిల్లా మహిళా కన్వీనర్ వాసంశెట్టి సూర్యావతి,వివిధ మండలాల కన్వీనర్లు కూరాకుల రాజా, యడాల రాంబాబు,కరెక్ట్ చక్రి, కట్ట బంగారురాజు, దేవాలయాల పూజారులు తదితరులు పాల్గొన్నారు.

# ఇంచార్జి తహాశిల్దార్ ఉప్పలపాటి విజయ భాస్కర్



**యర్రగొండపాలెం విశ్వం వాయిస్:** యర్రగొండపసాలెం మండల ఇంచార్జి తహాశిల్దార్గా ప్రస్తుతం డిప్యూటి తహాశిల్దార్గా బాధ్యతలు నిర్వహిస్తున్న ఉప్పలపాటి విజయభాస్కర్ చేపట్టారు. ఇప్పటి దాకా తహాశిల్దార్గా పని చేసిన సోమ్లా నాయక్ నెల్లూరు జిల్లాకు బదిలీ కావడంతో ఇంచార్జి తహాశిల్దార్ ఆయన బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా జరిగిన మీకోసం కార్యక్రమంలో భూములకు రస్తా చూపించమని, తమ భూములు ఆక్రమించారని, భూములకు ఆన్లైన్ చేయాలని ఇలా మొత్తం 15 మంది బాధితులు ఆర్జీలు అందజేశారు. ఇందులో యర్రగొండపాలెం పట్టణానికి చెందిన షేక్ మహబూబ్ బాషా తండ్రి నాసర్ సాహెబ్ రైతుకి యర్రగొండపాలెం రెవిన్యూ లోని సర్వేనెంబర్ 791లో మూడు ఎకరాల భూమి కలిగి ఉన్నాను మా భూమిని సర్వే చేసి సబ్ డివిజన్ చేసి హద్దులు చూపించాలంటు అర్జీ అందజేశారు. ఈ కార్యక్రమంలో సూపరింటిండెంట్ గోపాలుని ప్రసాద్ పాటు విఆర్వోలు, ఇతర శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## చదువుకు ప్రాధాన్యత ఇస్తూ ప్రోత్సహిస్తున్న

# కాపు సంక్షేమ సంఘం అభినందనీయులు

### కాపు సంఘీయులకు పక్కా భావనానికి స్థలం మంజూరు చేస్తాం, నిర్మాణానికి సహకరిస్తాం
### రాష్ట్ర మంత్రి కందుల దుర్గేష్, ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్



**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** చదువుకు ప్రాధాన్యత స్కాలర్ షిప్స్ ఇస్తూ ఉన్నతమైన స్థాయికి ప్రోత్సహిస్తూ..కాపు సోదరులంతా సమైక్యనీనాదాన్ని నినదించి కూటమి అభ్యర్థులు ఘన విజయం సాధించ డానికి కృషి చేశారని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాంస్కృతిక మరియు పర్యటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ పేర్కొన్నారు. కాపు సంక్షేమ సంఘం గౌరవాధ్యక్షుడు రామినీడి మురళి అధ్యక్షతన ఆదివారం రాత్రి రాజమహేంద్రవరంలోని ఓ హెూటల్లో ఘనంగా అభినందన సత్కారం నిర్వహించారు. కందుల దుర్గేష్ నగర ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ గత ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలనివ్వనని మూడేళ్ల కిందట పవన్ కల్యాణ్ చెప్పిన మాట ప్రకారం కాపులంతా ఏకతాటిపైకి వచ్చి అత్యధిక మెజార్టీలు వచ్చేలా చేశారన్నారు. 16 ఏళ్లుగా రాజమహేంద్రవరం గ్రామీణ నియోజకవర్గంలో పనిచేశాక కూటమి నేపథ్యంలో సీటు వదులుకుని నిడదవోలు నిలబడినప్పుడు సంశయించానని.. అప్పుడు పవన్ కల్యాణ్ ధైర్యం చెప్పి కచ్చితంగా గెలుస్తానని ధీమా ఇచ్చారన్నారు. ఆయన చెప్పినట్లే ఆ నియోజకవర్గ ప్రజలంతా భారీ మెజార్టీ ఇవ్వడంతో పాటు మంత్రిగా అవకాశం కల్పించేలా చేశారన్నారు. కూటమిలో భాగంగా తక్కువ సీట్లకే పరిమితమైనప్పుడు అనేక విమర్శలొచ్చాయని.. అప్పుడు పవన్ కల్యాణ్ చిరునవ్వుతో వాటిని స్వీకరించారన్నారు. అప్పుడు అన్ని విమర్శలు ఎదుర్కొన్నా ఇప్పుడు దేశవ్యాప్తంగా సంచలనంగా వినిపిస్తున్న పేరు కొణిదల పవన్ కల్యాణ్,అలాగే రాజమహేంద్రవరం నగరం లో 1000 గజాలలో ప్రభుత్వ భూమి స్థల సేకరణ చేసి పక్క భవన నిర్మాణం చేసుకునే మనమందరం సహకరించుకుందాం అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు, జనసేన నగర అధ్యక్షుడు వై. శ్రీనివాస్ ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. కాపు సంక్షేమ సంఘం అధ్యక్షుడు అల్లూరి శేషునారాయణ రావు, కార్యదర్శి చింతం వీరబాబు,సలహాదారులు ఎం ఎన్ వి ఎస్ ఎస్ సాయిబాబా (మీసాల నాగు),దొండపాటి సత్యంబాబు, చామకూరపు శ్రీనివాసరావు పెండెం రామోజీ మాలే విజయలక్ష్మి, గుణ్ణం శ్యామ్, ఆకుల షణ్ముఖరావు, జక్కం పూడి అర్జున్, అల్లాటిరాజు, మంచాలు సునీల్ ఇతర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.



# ఉపాధ్యాయుడు నిత్యవిద్యార్థిగా ఉండాలి

**శాస్త్ర సాంకేతికతను అందిపుచ్చుకోవాలి**

**ఫిజికల్ సైన్స్ టీచర్లకు ఒకరోజు ఓరియంటేషన్ : డీఈవో కమలకుమారి**



**రావులపాలెం, విశ్వం వాయిస్ న్యూస్:** ఉపాధ్యాయులు నిత్య విద్యార్థిగా ఉండాలని, ముఖ్యంగా సైన్స్ ఉపాధ్యాయులు శాస్త్ర, సాంకేతికతను ఎప్పటికప్పుడు అందిపుచ్చుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని జిల్లా విద్యా శాఖాధికారి ఎం.కమల కుమారి పిలుపునిచ్చారు. రావులపాలెం చిర్ల కనికిరెడ్డి ఫంక్షన్‌హాల్లో ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న ఫిజికల్ సైన్స్ టీచర్లకు నూతన పాఠ్య పుస్తకాలపై ఒక రోజు ఓరియంటేషన్ ప్రోగ్రామ్ నిర్వహించారు. ఫిజికల్ సైన్స్ ఫోరమ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న డీఈవో కమలకుమారి మాట్లాడుతూ సైన్స్ పరంగా విద్యార్థుల్లో ప్రశ్నించేతత్వం అలవడాలన్నారు. అప్పుడే సైన్స్‌పై ఆసక్తి, నేర్చుకోవాలనే తపన పెరుగుతుందన్నారు. విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీస్తే ప్రతి విద్యార్థి ఒక శాస్త్రవేత్తగా మారతారనడంలో ఏ మాత్రం సందేహం లేదన్నారు. మారిన సిలబస్‌కు అనుగుణంగా ఫిజికల్ సైన్స్ సబ్జెక్టులో ఉపాధ్యాయులకు వర్క్‌షాప్ నిర్వహించిన ఫిజికల్ సైన్స్ ఫోరమ్‌ను డీఈవో కమలకుమారి అభినందించారు. ఏపీ ఫిజికల్ సైన్స్ ఫోరమ్ అధ్యక్షుడు బెహరా సత్యనారాయణమూర్తి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో జిల్లా సైన్స్ అధికారి గిరజాల వెంకట సత్య సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ జిల్లా స్థాయిలో ప్రభుత్వ ఆధ్వర్యంలో త్వరలో కూడా శిక్షణా తరగతులు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఫిజికల్ సైన్స్ ఫోరమ్ యాక్టివిటీస్‌ను ఆయన అభినందించారు. సమావేశంలో సమగ్ర శిక్షా అకడమిక్ మానిటరింగ్ అధికారి పి.రాంబాబు మాట్లాడుతూ రీసోర్స్‌పర్సన్లగా వ్యవహరించిన రాయపాటి శివనాగేశ్వరరావు, చిత్తూరి నరేష్ ప్రదర్శించిన కృత్యాలు ఆసక్తిని కనబర్చాయని, మన చుట్టూ ఉండే వస్తువులతో అద్భుతమైన సైన్స్ విజ్ఞానాన్ని అందించడం గొప్ప విషయమన్నారు. సమావేశంలో ప్రముఖ విద్యాదాత చిర్ల కనికిరెడ్డి మాట్లాడుతూ విద్యాపరమైన కార్యక్రమాలు, విద్యాభివృద్ధికి తన వంతు సహకారం అందించనున్నట్లు తెలిపారు. ప్రముఖ మెజీషియన్ చింతా శ్యామ్‌కుమార్, జనవిజ్ఞాన వేదిక ప్రధాన కార్యదర్శి ఖాజా మొహిద్దీన్, ఫిజికల్ సైన్స్ ఫోరమ్ ప్రధాన కార్యదర్శి జీవీఎస్ సుబ్రహ్మణ్యం, మహిళా అధ్యక్షురాలు కె.దుర్గాభవాని తదితరులు మాట్లాడారు. అనంతరం డీఈవో ఎం.కమలకుమారి, విద్యాదాత కనికిరెడ్డి తదితరులను జిల్లా సైన్స్ ఫోరమ్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు.

ఆకట్టుకున్న సైన్స్ ప్రయోగాలు:

ఫిజికల్ సైన్స్ ఫోరమ్ ఆధ్వర్యంలో న్విహించిన వర్క్‌షాప్‌లో సబ్జెక్టు నిపుణులు చేసిన ప్రయోగాలు ఆకట్టుకున్నాయి. గుంటూరు జిల్లా తెనాలి నుంచి వచ్చిన రాయపాటి శివనాగేశ్వరరావు రసాయన శాస్త్ర ప్రయోగాలు, మ్యాజిక్ సైన్స్, ఫన్ సైన్స్‌పై ప్రదర్శనలు ఇవ్వడమే కాకుండా ఉపాధ్యాయులతో చేయించారు. చిత్తూరు జిల్లా కుప్పం నుంచి వచ్చిన ఫిజికల్ సైన్స్ ఎక్స్‌ఫర్ట్ చిత్తూరు నరేష్ కాంతి, విద్యుత్, ఒరిగామి తదితర అంశాలతో విజ్ఞానశాస్త్రాన్ని విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో ఏ విధంగా బోధించవచ్చో ప్రయోగపూర్వకంగా వివరించారు. అలాగే ఆయన పలు ప్రయోగాలను ప్రదర్శించారు. జిల్లా విద్యాశాఖాధికారిణి ఎం.కమలకుమారి పలు ప్రయోగాలను ఆసక్తిగా తిలకించారు. గణితం, మిగిలిన సైన్స్ సబ్జెక్టుల్లో కూడా ఇదే విధంగా వర్క్‌షాప్‌లు నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలని డీఎస్‌వో సుబ్రహ్మణ్యంను ఆదేశించారు. అనంతరం ఇటీవల పదవీ విరమణ చేసిన, చేయనున్న ఫిజికల్ సైన్స్ టీచర్లను, ప్రధానోపాధ్యాయులను, ఫిజికల్ సైన్స్ ఫోరమ్ జిల్లా ఎగ్జిక్యూటివ్ బాడీ మెంబర్లను, మండల శాఖ అధ్యక్షులను డీఈవో చేతుల మీదుగా సత్కరించారు.

# పర్యావరణ పరిరక్షణ సమితి ఆవిర్భావం



**ఏలేశ్వరం, విశ్వ వాయిస్ న్యూస్ :** నేటి సమాజంలో రోజు రోజుకి పెరిగిపోతున్న పర్యావరణ మానవాళి మనుగడకు ప్రశ్నార్థకమైన పరిస్థితుల్లో ఏలేశ్వరంలోని ప్రముఖ వైద్య నిపుణులు డాక్టర్ సఖిరెడ్డి విజయబాబు సారథ్యంలో నర్సింగ్ హెూమ్ ఏలేశ్వరం ప్రకృతి పర్యావరణ పరిరక్షణ సమితి ఏర్పాటు చేశారు. ఈ సమితి ద్వారా ఏలేశ్వరం నగర పంచాయతీలో ప్రకృతి పర్యావరణాన్ని కాపాడాలని దృఢ సంకల్పంతో ఏకగ్రీవంగా తీర్మానించింది. నగర పంచాయతీలో పారిశుద్ధ్య లోపం పర్యావరణానికి అవసరమైన చెట్లను విరివిగా నరికి వేయడంతో అనేక రకాల కాలుష్యంతో పట్టణం నిండి పోయిందని ఈ సమితి ఆందోళన వ్యక్తం చేసింది. ప్రకృతి పర్యావరణ కాలుష్య నివారణకు తీసుకోవలసిన చర్యలపై సమితి చర్చలు జరిపింది. కాలుష్య కోరల నుండి రక్షించేందుకు ప్లాస్టిక్ వాడకాన్ని గ్రామీణ తగ్గించేందుకు ప్రభుత్వ అధికారులు నగర పంచాయతీ అధికారులు యువకులు యువతులు నడుం బిగించి ఏలేశ్వరం ప్రకృతి పర్యావరణన్ని తమ వంతు సహాయ సహకారాలు అందించాలని సమితి పట్టణవాసులకు పిలుపునిచ్చింది. ఏలేశ్వరం నగరానికి సమీపంలో ఉన్న ఏలేరు రిజర్వాయర్ ప్రాజెక్టును సుందరీకరణ చేసే బాధ్యతతో పాటు పట్టణంలో ఉన్న వివిధ ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో ఆ పాఠశాల యాజమాన్యాలతో పాటు విద్యార్థిని విద్యార్థులు ప్రస్తుత సీజన్ వర్షాకాలం అయినందున మొక్కలు నాటి తద్వారా వచ్చే స్వచ్ఛమైన ఆక్సిజన్ ను సహజ సిద్ధమైన గాలిని పీల్చుకుంటూ ప్రజలు మంచి ఆరోగ్యవంతులుగా జీవించాలనే సదుద్దేశంతో ఈ సమితిని ఏర్పాటు చేయడం జరిగిందని డాక్టర్ విజయబాబు ఈ సందర్భంగా పేర్కొన్నారు. శనివారం నిర్వహించిన రెండవ సమావేశంలో ఏలేశ్వరం ప్రకృతి పర్యావరణ పరిరక్షణ సమితి అనే నామకరణం అడక్ కమిటీని ఏర్పాటు చేశారు. శనివారం ఏర్పాటు చేసిన ఈ నూతన కమిటీకి అధ్యక్షులుగా ప్రముఖ వైద్య నిపుణులు డాక్టర్ సఖిరెడ్డి విజయ బాబును ఏకగ్రీవంగా ఎన్నుకొనుగా ఉపాధ్యక్షులుగా ప్రముఖ నేత్ర వైద్యులు, లైన్స్ క్లబ్ అధ్యక్షులు అనసూరి నాగేశ్వరరావు కార్యదర్శిగా, గోళ్ళ నాగేశ్వరరావు ఉప కార్యదర్శిగా,తిరగటి వీర వెంకట సత్యనారాయణ కోశాధికారిగా, కోట శ్రీనివాస చక్రవర్తి సహాయ కార్యదర్శిగా, రౌతు సహదేవుడు లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అడ్వైజరీ కమిటీ సభ్యులుగా వేల్పుల సూరిబాబు, కెవివిఏఎస్ పట్నాయక్, డివివి సత్యనారాయణ, జ్యోతుల నాగ సత్య శ్రీనివాస్, కర్రోతు సత్యనారాయణ, అలమండ మధుసూదన రావు లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పబ్లిక్ రిలేషన్ సభ్యులుగా శిడగం మాధవరావు, రాజా వూర నానిల ను, గొల్లంపూడి గణేష్ సహకార సభ్యులుగా సమితి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో లైన్ ఆదిమూలం కనక విజయ్ లైన్ వూర రాజబాబు ఎస్. మల్లికార్జునరావు, సఖిరెడ్డి ప్రభ, జర్న లిస్టులు గంగా ప్రసాద్, దాసరి కృష్ణ ,శివాజీ, కోరాడ నారాయణరావు, జోగా నిచ్చానందం తదిత రులు పాల్గొన్నారు. లైన్స్ క్లబ్ ఆఫ్ ఏలేశ్వరం బనానా ల్యాండ్ అధ్యక్షుడు డాక్టర్ అనుసూరి నాగేశ్వ రరావు వితరణగా తీసుకువచ్చిన మొక్కలను ఏలేశ్వరం ప్రకృతి పర్యావరణ పరిరక్షణ సమితి కార్య వర్గ సభ్యులకు సమితి అధ్యక్షుడు డాక్టర్ సఖిరెడ్డి విజయబాబు చేతుల మీదుగా పంపిణీ చేశారు.

## గుండాలలో ప్రజాప్రతినిధుల చేతుల మీదుగా

# వరద బాధితులకు నిత్యవసర సరుకులు పంపిణీ



ఎటపాక , విశ్వం వాయిస్ న్యూస్ : మండలంలోని గుండాల సచివాలయ పరిధిలోని పాత గుండాల గ్రామంలో అంగన్వాడి సెంటర్ లో వరద బాధితులకు ప్రభుత్వం అందించిన నిత్యవసర సరుకులను సోమవారం గుండాల ప్రజాప్రతినిధుల చేతుల మీదుగా పంపిణీ చేశారు. గుండాల గ్రామంలో నివసిస్తున్న 113 మంది లబ్ధిదారులకు ఒక్కొక్కరికి ప్రభుత్వం తరుపున 25 కేజీల బియ్యం , కేజీ కందిపప్పు , లీటర్ వంటనూనె ప్యాకెట్లను అందించగా ఈ నిత్యవసర సరుకులను స్థానిక ప్రజాప్రతినిధులు స్థానిక సర్పంచ్ గుండి సీతాలక్ష్మి , గుండాల ఎంపీటీసీ గొంగడి వెంకట రామిరెడ్డి , మాజీ వైస్ ఎంపీపీ రావి మాధవరావు , పంచాయతీ సెక్రటరీ వెంకటేశ్వరరావు చేతుల మీదుగా లబ్దిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ అసిస్టెంట్ రవీంద్ర , అగ్రికల్చర్ అసిస్టెంట్ లక్ష్మణ్ , సచివాలయ మహిళా పోలీస్ శాంతి , సచివాలయ సిబ్బంది స్థానిక లబ్ధిదారులు పాల్గొన్నారు.

## తిరుమాలిలో శుభదిన్ భోజన

# కార్యక్రమం ప్రారంభం



**ఏలేశ్వర, విశ్వంవాయిస్ న్యూస్ :**
ఏలేశ్వరం మండలం తిరుమాలి లోప్రధాని నరేంద్ర మోడీ పిలుపుమేరకు ప్రత్తిపాడు నియోజకవర్గ శాసన సభ్యురాలు వరుపుల సత్యప్రభ ఆదేశాల ప్రకారం మండలంలోని తిరుమల గ్రామంలో శుభదిన్ భోజను కార్యక్రమాన్ని ఎంపీటీసీ పసలసూరిబాబు తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు కోరుకొండ నూకరాజు ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు భోజనాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కోరుకొండ నూకరాజు మాట్లాడుతూ విద్యార్థులకు విద్యుత్ తో పాటు పౌష్టికాహారం అందించడం ద్వారా ఉత్తమ ఫలితాలను సాధించవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యకమిటి చైర్మన్ నూకలబంతి వెంకటేశ్వరరావు, ఉప సర్పంచ్ తోట శివ,కోరుకొండ నూకరాజు యూత్, తిరుమాలి టీడీపి నాయకులు కార్యకర్తలు, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎం రజనీ కుమారి, ఉపాధ్యాయులు యు మల్లేశ్వరరావు, జి చంద్రశేఖర్, వాగు విశ్వనాథ్, కె హరిచంద్ర శేఖర్, సిహెచ్ వివి రమణ, టి హెచ్ ప్రసాద్, పి వరలక్ష్మి తదితరులు ఉన్నారు.

## ఆంధ్రభద్రాద్రి ఆలయ నిర్మాణానికి

# దాతలు సహకరించాలి



**ఏలేశ్వరం, ప్రత్తిపాడు, విశ్వంవాయిస్ న్యూస్ :**
భద్రాచలం,అయోధ్యలో ఉన్న శ్రీరామ క్షేత్రాల వలె ప్రత్తిపాడులో జాతీయ రహదారిని అనుకుని నరేంద్ర గిరి కొండపై నూతనంగా నిర్మితమవుతున్న ఆంధ్ర భద్రాద్రి శ్రీరామ నామ క్షేత్రానికి భక్తుల నుండి వస్తు,ధన రూపేనా విరాళాలు సేకరిస్తున్నామని ఆలయ వ్యవస్థాపక అధ్యక్షుడు రామకోటి సుబ్బారావు మీడియాముఖంగా కోరారు. కాకినాడ జిల్లా ప్రత్తిపాడు జాతీయ రహదారిని ఆనుకుని నరేంద్ర గిరి కొండపై శ్రీ మద్ రామాయణ పీఠంలో ఆధ్యాత్మిక గురువు రామకోటి సుబ్బారావు అధ్యక్షతన ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెలంకూరి సుబ్బారావు,వారి కుమారుడు చెలంకూరి భాను ఆలయ నిర్మాణానికి స్థలం ఉచితంగా ఇచ్చారని,2018లో దేశంలో ఎక్కడా లేని విధంగా 108 కోట్ల శ్రీరామ నామ లిఖిత మహా స్థూపం నిర్మించామని తెలిపారు. ఆలయ నిర్మాణానికి రామ భక్తులు ముందుకు వచ్చి ఈ మహా పుణ్య కార్యంలో భాగస్వామ్యం అవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆధ్యాత్మిక గురువు పత్రి రమణ,ఆలయ శాశ్వత కమిటీ సభ్యులు చాట్ల పుష్పా రెడ్డి,రెడ్నం రాజా,జువ్వల చినబాబు,ఆలయ అభివృద్ధి అనుబంధ కమిటీ అధ్యక్షుడు గోగుల వెంకటేశ్వరరావు,అందే చిట్టికొండ,కొల్లా రాంబాబు,పచ్చారి ప్రసాద్,వర్మ,మినర్వా కృష్ణ,మదినే నూకరాజు, పుప్పాల వెంకటరమణ, గానాల గంగాధర్, మేడిపోయిన చంద్రశేఖర్,అందే ఆదినారాయ ణమ్మ, రెడ్నం శ్రీవల్లి తదితరులు పాల్గొన్నారు.

## అడుసుమిల్లి కుటుంబాన్ని

# పరామర్శించిన బత్తుల



**కోరుకొండ విశ్వం వాయిస్ న్యూస్:**
ఎన్డీఏ సీనియర్ నాయకులు నందరాడ మాజీ ఎంపీటీసీ అడుసుమిల్లి హరికృష్ణ ఇటీవల స్వర్గస్తులైనారు. సోమవారం రాజానగరం శాసనసభ్యులు బలరామకృష్ణ సతీమణి జనసేనపార్టీ నా సేన కోసం నా వంతు కోఆర్డినేటర్ బత్తుల వెంకటలక్ష్మి మృతిని కుటుంబాన్ని పరామర్శించారు. స్వర్గీయ హరికృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి,పార్టీ అన్ని విధాల అండదండగా నిలుస్తుందని మనోధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కామినిభాస్కర్ చౌదరి

# పుట్టినరోజు వేడుకలు

**భాస్కర్ చౌదరికి పలువురు నాయకులు శుభాకాంక్షలు**



**రాజమహేంద్రవరం రూరల్, విశ్వం వాయిస్ న్యూస్ :** రూరల్ నియోజకవర్గం బొమ్మూరు టీడీపి సీనియర్ నాయకులు క్లస్టర్ ఇంచార్జి కామిని భాస్కర్ చౌదరికి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ మీరు మరెన్నో ఇలాంటి పుట్టినరోజు వేడుకలు జరుపుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ భవిష్యత్తులో మరెన్నో ముఖ్యమైన బాధ్యతగల పదవులు మీరు పొందాలని బొమ్మూరు అరుంధతి సంఘం తరపున హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బొమ్మూరు మాజీ సర్పంచ్ తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు మాస్తేటి శివ సత్యప్రసాద్, తెలుగుదేశం పార్టీ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు పెనుముచ్చి సురేష్, తెలుగుదేశం పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు బిమరశెట్టి రమేష్,జనసేన గ్రామ కమిటీ అధ్యక్షులు యార్లగడ్డ సునీల్, తెలుగుదేశం పార్టీ గ్రామ కమిటీ యువ నాయకులు అనంతారపు గోపి ,ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు యార్లగడ్డ సతీష్,ఉండవల్లి సతీష్ చౌదరీ, వంశీ,సురేష్ చందు, దీలిప్, మహేష్ తదితరులు పాల్గొనీ చౌదరికి శుభాకాంక్షలు తెలిపారు.

# నిధుల నిలిపివేతపై రాజకీయ పార్టీలు స్పందించాలి



**కాకినాడ రూరల్, విశ్వంవాయిస్ న్యూస్:** మండలంలోని ఆరు గ్రామ పంచాయతీల ఎన్నికలు నిర్వహించక పోవడంతో కేంద్ర ఆర్థిక సంఘం నిధులు నిలిచిన విషయమై బీజేపీ తరహాలోనే మిగిలిన రాజకీయ పార్టీలు కూడా స్పందించాలని రమణయ్యపేట మాజీ సర్పంచ్ అడబాల రత్న ప్రసాద్ ఒక ప్రకటనలో కోరారు. కాకినాడ రూరల్ మండలంలోని ఆరు గ్రామ పంచాయతీలకు గత 13 సంవత్సరాలుగా ఎన్నికలు నిర్వహించక పోవడంతో కేంద్ర ఆర్థిక సంఘం నిధులు కోట్లాది రూపాయలు నిలిచి అభివృద్ధి స్తంభించిన సంగతి విదితమేనని అన్నారు. సకాలంలో ఎన్నికలు నిర్వహించి ఉన్నట్లయితే ఈ ఆరు పంచాయతీలకు కోట్లాది రూపాయల నిధులు విడుదలై పెద్ద ఎత్తున అభివృద్ధి జరిగి ఉండేది అని అన్నారు. ఎన్నికలు నిర్వహించక పోవడం ప్రభుత్వ తప్పిదమని కానీ గ్రామస్తులు అభివృద్ధిని కోల్పోయారని అన్నారు. నేడు ఈ ఆరు గ్రామ పంచాయతీలు నిధుల లేమితో సిబ్బందికి జీతాలు కూడా సకాలంలో చెల్లించడం లేదన్నారు. గ్రామ పంచాయతీలలో కనీసం బ్లీచింగ్ పౌడర్ కూడా కొనడానికి నిధులు లేవని శాసనసభలో సాక్షాత్తు ఉప ముఖ్యమంత్రి, పంచాయతీ రాజ్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ ఆవేదన వ్యక్తం చేయడం అందరికీ తెలిసినదేనని అన్నారు. ఈ ఆరు పంచాయతీలకు సత్వరం ఎన్నికల నిర్వహణకు స్థానిక పార్లమెంట్, శాసనసభ్యుల ద్వారా ప్రభుత్వం దృష్టికి తేవడానికి రాజకీయ పార్టీలు, ఆరు గ్రామాలకు చెందిన మాజీ ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు, గ్రామస్తులు స్పందించాలని అడబాల కోరారు.

# గోకవరంలో వైద్య శిబిరం




**ఏలేశ్వరం, ప్రత్తిపాడు, విశ్వం వాయిస్ న్యూస్ :** హై కోర్టు వారి ఆదేశాల మేరకు ప్రత్తిపాడు మండల లీగల్ సర్వీస్ కమిటీ ఆధ్వర్యంలొ ప్రత్తిపాడు మండలము ఈ గోకవరం గ్రామ పంచాయతి కార్యాలయం లో వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్యానల్ న్యాయవాదులు బుగతా శివ, అవసరాల దేవి, పిల్లి బలరాముడు మాట్లాడుతూ గ్రామ ప్రజలు ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలని ,ఈ కాలంలో వచ్చే విష జ్వరాలకు ఎప్పటికప్పుడు పరీక్షలు చేయించుకొని మలేరియా, టైఫాయిడ్ ,డెంగ్యూ వంటి జ్వరాల నుండి మనల్ని మనం రక్షించుకోవాలని పిలుపునిచ్చారు. పిల్లలకు ఇవ్వవలసిన వ్యాక్సిన్లు, పోలియో డ్రాప్స్ సమయానికి వారికి వేయించాలని తెలియజేశారు. వైద్యులు కె యశస్వి ప్రజలకు ఉచిత రక్త పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులను అందజేసారు. ఈ సందర్భంగా వైద్యులు యశస్వి మాట్లాడుతూ గ్రామ ప్రజలు వ్యాధులపట్ల, వాటికి వాడే మందుల పట్ల జాగ్రత్తలు వహించి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని, మరియు గర్భిణీ స్త్రీలకు పరీక్షలు నిర్వహించి బిడ్డ ఆరోగ్యంగా ఉండడానికి తీసుకోవలసిన పౌష్టిక ఆహారం, ప్రతినెల వేసుకోవాల్సిన మందుల కోసం తగు సూచనలు సలహాలు ఇచ్చారు. గ్రామ సర్పంచ్ మరియు ఎంపీటీసీ, గ్రామ ప్రజలు ఈ గోకవరం గ్రామంలో మెడికల్ క్యాంపు కండక్ట్ చేయడం పట్ల హర్షాన్ని వ్యక్తం చేస్తూ న్యాయశాఖ వారికి వైద్య శాఖ వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం

**జిల్లా ఎస్పి బి.కృష్ణా రావు**



**అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్:** ప్రజా సమస్యలే పరిష్కారం లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎస్పీ బి. కృష్ణారావు పేర్కొన్నారు. జిల్లా పోలీసు కార్యాలయం, డాక్టర్ బి అర్ అంబేద్కర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, అమలాపురం. జిల్లా పోలీసు "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ"(పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్స ల్ సిస్టం) కార్యక్రమానికి 17 ఫిర్యాదులు వచ్చాయి. ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం - జిల్లా ఎస్పి బి.కృష్ణా రావు ఆదేశాల మేరకు, జిల్లా అదనపు ఎస్పి ఎస్.ఖాదర్ బాషా సమస్యలను చట్టపరిధిలో సత్వరమే పరిష్కరించవలసిందిగా సంబంధిత పోలీసు అధికారులతో మాట్లాడి సత్వర న్యాయం చేయవలసిందిగా ఆదేశాలు జారీ చేశారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ" పిర్యాదులపై తీసుకున్న చర్యలపై నిర్ణీత సమయంలో నివేదికను అందించాలని అధికారులకు జిల్లా అదనపు ఎస్పి సూచనలు ఇచ్చారు. నేటి పోలీసు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ కార్యక్రమానికి 17 ఫిర్యాదులు రాగా (మహిళలు -07 మరియు పురుషులు-10) వాటిలో సివిల్ వివాదాలు-02, ఇతర సమస్యలు సంబందించి-11, కుటుంబ కలహాలు-04, ఫిర్యాదులు అందినాయి. అందులో అమలాపురం సబ్ డివిజన్-03 ఫిర్యాదులు, కొత్తపేట సబ్ డివిజన్-09, రామచంద్రాపురం సబ్ డివిజన్-05 గా ఉన్నాయి.

# ఇసుకపూడి గ్రామపంచాయతీ పరిధిలో స్వచ్ఛభారత్



**అంబాజీపేట, విశ్వం వాయిస్ న్యూస్ :** అంబాజీపేట మండలం ఇసుకపూడి గ్రామపంచాయతీ పరిధిలో సర్పంచ్ తరపట్ల మోహన్ సింగ్ బాబురావు సోమవారం పంచాయతీ పరిధిలో శానిటేషన్ పనులు దగ్గరుండి చేయించారు . ఇటీవల కురిసిన భారీ వర్షాలకు డ్రైనేజీలను , మురుగు కాలువలకు శానిటేషన్ పనులు చేశారు . స్వచ్ఛభారత్ లో భాగంగా గ్రామాన్ని శుభ్రంగా ఉంచాలని, వీధులను మురికి చేయరాదని అన్నారు. గ్రామంలో ఫినాయిల్ , బ్లీచింగ్ చల్లించారు.

# రాజాసాబ్ లుక్ ఫిదా !



రెబల్ స్టార్ ప్రభాస్ మరోసారి తన అభిమానులను అలరించేందుకు 'ద రాజాసాబ్' చిత్రంతో సిద్ధమవుతున్న విషయం తెలిసిందే. హడావుడి లేకుండా షూటింగ్ జరుపుకుంటున్న ఈ సినిమాపై ఫ్యాన్ లో ఇప్పటికే ఊర పాజిటివ్ వైబ్ క్రియేట్ అయ్యింది. ఇక ఈ చిత్రానికి సంబంధించిన ఫస్ట్ గ్లింప్స్ పై ఇటీవల ఒక పోస్టర్ విడుదల చేశారు. దానికి అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. ప్రభాస్‌ను ఎప్పుడు చూస్తామా అని ఎదురుచూస్తున్న ప్రేక్షకులలో ఆసక్తిని పెంచారు. ఇక అనుకున్న టైమ్ కి ఆ గ్లింప్స్ ను కొద్దిసేపటి క్రితం విడుదల చేశారు. ఇక ప్రభాస్ తన వింటేజ్ ఎనర్జీతో మెరిసిపోతున్నారు. ప్రభాస్ స్టైలిష్ లుక్ తో డార్లింగ్ ఫ్యాన్స్ ని, సినీ ప్రియులను అలరిస్తున్నాడు. 'ద రాజా సాబ్' సినిమాను 2025 ఏప్రిల్ 10న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ గా విడుదల చేయనున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. ఈ చిత్రంలో ప్రభాస్ రొమాంటిక్ హారర్ కామెడీతో ప్రేక్షకుల ముందుకు రానున్నారు. ఇక విడుదల చేసిన గ్లింప్స్ లో ప్రభాస్ కారుకు ఉన్న మిర్రర్ లో స్టైలిష్ నవ్వుతో కనిపించడం విశేషం. ఇక ఆ నవ్వుకు పూల వర్షం కురిపించడం మరో హైలెట్. ఎలాంటి డౌట్స్ లేకుండా సినిమా హారర్ రొమాంటిక్ కామెడీ అని ముందుగానే ఒక క్లారిటీ ఇచ్చేశారు. ప్రస్తుతం 40% చిత్రీకరణ పూర్తవ్వగా, ఆగస్టు 2 నుండి మరో భారీ షెడ్యూల్ ప్రారంభించనున్నారు. ఈ చిత్రానికి ఎస్.ఎస్.తమన్ సంగీతం అందించగా, రామ్ లక్ష్మణ్ మాస్టర్స్ మరియు కింగ్ సోలమన్ ఫైట్ కొరియోగ్రాఫీల బాధ్యతలు చేపట్టారు. బాహుబలి ఫేమ్ కమలకన్నన్ ఆర్సీ వీఎఫ్ఎక్స్ బాధ్యతలను నిర్వర్తిస్తున్నారు, అందువలన ప్రేక్షకులకు విజువల్ కు ఫిదా అవుతారని చెప్పవచ్చు. దర్శకుడు మారుతి తన విభిన్న కథలతో సూపర్ హిట్ చిత్రాలను అందించడంలో ప్రత్యేక గుర్తింపు పొందారు. 'ప్రతి రోజు పండగే', 'ప్రేమ కథా చిత్రం', 'మహానుభావుడు' వంటి సూపర్ హిట్ చిత్రాలతో మారుతి తన టాలెంట్ ఏంటో నిరూపించుకున్నారు. ఇప్పుడు ప్రభాస్‌తో కలిసి మారుతి 'ద రాజా సాబ్' సినిమాను తెరకెక్కించడం పట్ల అంచనాలు హై రేంజ్ లోనే ఉన్నాయి. ఇక ఈ చిత్రాన్ని ప్రముఖ నిర్మాత టి.జి.విశ్వప్రసాద్ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్ పై నిర్మిస్తున్నారు. వరుసగా సూపర్ హిట్ కమర్షియల్ చిత్రాలను నిర్మించిన విశ్వప్రసాద్, 'ద రాజా సాబ్' చిత్రాన్ని కూడా భారీ ప్రొడక్షన్ వాల్యూస్ తో నిర్మిస్తున్నారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ ప్రొడక్షన్ హౌస్ గురించి చెప్పాలంటే, ఇది టి.జి.విశ్వప్రసాద్ స్థాపించిన ప్రతిష్టాత్మక ప్రొడక్షన్ హౌస్. ఈ ప్రొడక్షన్ హౌస్ పలు హిట్ చిత్రాలను నిర్మించడంలో అనుభవం ఉంది. ఇప్పుడు 'ద రాజా సాబ్' చిత్రం కూడా అదే స్థాయిలో ప్రేక్షకులను ఆకట్టుకుంటుందని నమ్మకం వ్యక్తం చేస్తున్నారు. ప్రభాస్ ప్రధాన పాత్రలో రాబోయే 'ద రాజా సాబ్' చిత్రం తెలుగు, తమిళ, మలయాళ, కన్నడ, హిందీ భాషల్లో విడుదల కానుంది. ప్రభాస్ అభిమానులు మరియు సినీ ప్రేక్షకులు ఈ చిత్రాన్ని ఎదురు చూస్తున్నారు. మరి ఈ చిత్రం ఎలాంటి విజయాన్ని సొంతం చేసుకుంటుందో చూడాలి.

## సినీ వాయిస్ CINEMA

## పూనమ్ క్రేజీ పిక్స్



అందం, అభినయం సమపాళ్లలో ఉన్నా.. సరైన ఆఫర్లు అందుకోలేక సైలెంట్ అయిన వారిలో ఫేమస్ హీరోయిన్ పూనమ్ బజ్వా ఒకరన్న విషయం తెలిసిందే. టాలీవుడ్ లో కొన్నేళ్ల పాటు సందడి చేసిన ముద్దుగుమ్మ.. తెలుగు సినిమాల్లో కనిపించి రెండేళ్లు అవుతుంది. ఇప్పుడు అవకాశాలు కూడా ఆమెకు రావడం లేదు. చివరగా సీనియర్ ఎన్టీఆర్ కథానాయకుడు మూవీలో కనిపించింది. ఇప్పుడు తెలుగులో మళ్లీ రీఎంట్రీ ఇచ్చి ఆఫర్లు అందుకోవాలని చూస్తోంది అమ్మడు. మోడల్ గా ఫుల్ పాపులర్ అయిన పూనమ్.. మొదటి సినిమా అనే మూవీతో టాలీవుడ్ లోకి ఎంట్రీ ఇచ్చింది. ఆ తర్వాత ప్రేమంటే ఇంతే, బాస్, వేడుక, పరుగు సినిమాల్లో నటించింది. కానీ సరైన హిట్లు అందుకోలేకపోయింది. ఆ తర్వాత కోలీవుడ్, మాలీవుడ్, శాండిల్ వుడ్ లో పలు చిత్రాలు చేసి అలరించింది. 2022లో పరోన్నృథం నూట్టండు, మే హూమ్ మూసా, గురుమూర్తి సినిమాలు చేసిన పూనమ్.. ఇప్పటి వరకు మరో మూవీలో నటించలేదు. చిన్న గ్యాప్ తీసుకున్న బ్యూటీ.. ఇప్పుడు మళ్లీ వరుస సినిమాలతో బిజీ అయ్యేందుకు సిద్ధమవుతోంది. ఆ మధ్య తన బాయ్ ఫ్రెండ్ ను పరిచయం చేసింది. పెళ్లి కూడా చేసుకుంటానని చెప్పింది. కానీ ఇప్పటి వరకు పెళ్లి కహానీ అనౌన్స్ చేయలేదు. కెరీర్ సంగతి ఎలా ఉన్నా.. సోషల్ మీడియాలో పూనమ్ బజ్వా సందడే వేరు. ఎప్పుడూ యాక్టివ్ గా ఉంటూ ఫాలోవర్స్ ను పెంచుకుంటూ ఉంటోంది. తన పర్సనల్ అప్డేట్స్ తోపాటు వెకేషన్ కు వెళ్లి పిక్స్ ను షేర్ చేస్తుంటోంది. ఇన్ స్టాగ్రామ్ లో చిట్ చాట్ సెషన్స్ నిర్వహిస్తుంటోంది. ఆ సమయంలో నెటిజన్లు అడిగిన పలు క్వశ్చన్స్ కు ఆన్సర్లు ఇస్తూ టచ్ లో ఉంటోంది.

## హెబ్బా గ్లామర్ డోస్



హెబ్బా పటేల్.. ఈ బ్యూటీకి యూత్ లో సెపరేట్ ఫ్యాన్ ఫాలోయింగ్ ఉన్న విషయం తెలిసిందే. స్టార్ హీరోయిన్ ట్యాగ్ ను దక్కించుకోనప్పటికీ క్రేజ్ మాత్రం సొంతం చేసుకుంది. కుమారి 21 ఎఫ్ మూవీతో కుర్రాళ్ల క్రష్ లిస్ట్ లోకి చేరిపోయింది. అయితే సుమారు పదేళ్ల క్రితం అధ్యక్ష మూవీతో సినీ ఇండస్ట్రీలోకి వచ్చిన హెబ్బా.. అలా ఎలా మూవీతో టాలీవుడ్ లోకి ఎంట్రీ ఇచ్చింది. కుమారి 21 ఎఫ్ సినిమాలో తన అందం, అభినయంతో ఓ రేంజ్ లో ఆడియన్స్ ను అలరించింది. ఆ సినిమా తర్వాత వరుస ఆఫర్లు అందుకుంది. ఈడో రకం ఆడో రకం, ఎక్కడికి పోతావు చిన్నవాడ, నాన్న నేను నా బాయ్ ఫ్రెండ్స్, అందగాడు, మిస్టర్, 24 కిస్సెస్ తో పాటు అనేక సినిమాల్లో నటించింది. కానీ అనుకున్నంత స్థాయిలో హిట్లు సాధించలేకపోయింది. ఇక ఓదెల రైల్వే స్టేషన్ మూవీలో అదిరిపోయే రోల్ చేసి మంచి హిట్ అందుకుంది. ఇటీవల గీత, శాసనసభ, హనీమూన్ ఎక్స్ ప్రెస్ చిత్రాల్లో నటించింది. ఇప్పుడు వరుస సినిమాల్లో నటిస్తూ బిజీ బిజీగా గడుపుతోంది. అయితే కెరీర్ పరంగా ఎంత బిజీగా ఉన్నా.. సోషల్ మీడియాలో యమా యాక్టివ్ గా ఉంటోంది హెబ్బా పటేల్. ఎప్పటికప్పుడు తన పర్సనల్ తో పాటు సినిమా అప్డేట్స్ ను షేర్ చేసుకుంటూ ఉంటోంది. అదిరిపోయే ఔట్ ఫిట్స్ లో అందాలు ఆరబోస్తూ అలరిస్తుంటోంది.

## పొట్టి ఫ్రాకులో మేజర్ బ్యూటీ



మేజర్ లాంటి పాన్ ఇండియా చిత్రంలో ట్యాలెంటెడ్ అడివి శేష్ సరసన నటించింది సయీ ముఖర్జీ. దబాంగ్ 3లో సల్మాన్ సరసన నటించాక తెలుగులో ఘనమైన ఎంట్రీ ఇచ్చింది. ప్రస్తుతం తెలుగు-హిందీలో అవకాశాల కోసం ప్రయత్నిస్తోంది. మరోవైపు తమిళంలోను ఈ భామకు అవకాశాలొస్తున్నాయి. సయీ మరోవైపు సోషల్ మీడియా యాక్టివిస్టుగాను అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. ఈ భామ నిరంతర విహారయాత్రలకు సంబంధించిన ఫోటోలు వీడియోలను షేర్ చేస్తోంది. అవి ఇంటర్నెట్ లో వైరల్ గా మారుతున్నాయి. తాజాగా తన కజిన్స్ తో కలిసి విదేశీ విహారంలో ఉన్న సయీ ముఖర్జీ వరుస ఫోటోలను షేర్ చేస్తోంది. యుద్ధం చూసిన అందమైన నగరం అంటూ ఆసక్తికర క్యాప్షన్ తో ఫోటోలను షేర్ చేయగా, అందులో సయీ ముఖర్జీ లుక్ యువతరం దృష్టిని ఆకర్షించింది. పొట్టి ఫ్రాకు స్లీవ్ లెస్ బ్లౌజ్ లో సయీ స్పెషల్ గా కనిపించింది. అలాగే తన కళ్లకు షేడ్స్ ధరించి అల్ట్రా స్టైలిష్ లుక్ తో ఆకర్షించింది. కెరీర్ మ్యాటర్ కి వస్తే.. తదుపరి అజయ్ దేవగన్, టబు లాంటి జాతీయ ఉత్తమ తారలతో కలిసి సయీ మంజ్రేకర్ పని చేస్తోంది. ఔరాన్ మే కహన్ దమ్ థా అనేది మూవీ టైటిల్. నీరజ్ పాండే దర్శకత్వం వహిస్తున్న రొమాంటిక్ థ్రిల్లర్ లో దేవగన్, టబులకు జంటగా పదో సినిమా. ఔరాన్ మే కహన్ దమ్ థా 5 జూలై 2024న విడుదల కావాల్సి ఉంది.

## ప్రభుత్వ పథకాలకు మహనీయులు పేర్లు అభినందనీయం

### టీడీపీ కాకినాడ రూరల్ ఎన్నికల సమన్వయకర్త నులుకుర్తి



కరప, విశ్వం వాయిస్ న్యూస్ : సమాజానికి అనేక రకాలుగా సేవలందించిన సమాజసేవకులు, శాస్త్రవేత్తలు, విద్యావేత్తల పేర్లను ప్రభుత్వ పథకాలకు పెట్టడం అభినందనీయమని టీడీపీ కాకినాడ రూరల్ ఎన్నికల సమన్వయ కర్త నులుకుర్తి వెంకటేశ్వరరావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. విద్యాశాఖ అమలు చేసే పథకాలకు సర్వేపల్లి రాధాకృష్ణన్, డొక్కా సీతమ్మ, అబ్దుల్ కలాం పేర్లను పెట్టినందుకు మంత్రి నారా లోకేశ్, ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యా ణ్‌కు ఆయన అభినందనలు తెలిపారు. గత ప్రభుత్వంలో అన్ని పథ కాలను జగన్ పేరుతో అమలు చేశారన్నారు. టీడీపీ కూటమి ప్రభు త్వం విద్యార్థులకు స్ఫూర్తిని కలిగించే వారి పేర్లతో పథకాలకు శ్రీకా రం చుట్టడం మంచి పరిణామమని ఆయన పేర్కొన్నారు. ఇలాంటి మంచి నిర్ణయం తీసుకున్న ప్రభుత్వానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## కొత్తపేట మండలం గంటి గ్రామపంచాయతీ పరిధిలోని గుర్తుతెలియని మృతదేహం లభ్యం



**కొత్తపేట, విశ్వంవాయిస్ న్యూస్ :** కొత్తపేట మండలం గంటి గ్రామపంచాయతీ పరిధిలోని లంకపేట వద్ద గల ప్రధాన పంట కాలువలో సుమారు 40 నుండి 45 సంవత్సరాల మధ్య వయసుగల గుర్తుతెలియని మగ శవము నీటిలో తేలి ఆడుతూ తుప్పలకు అడ్డుకొని ఉండగా గంటి గ్రామ రెవెన్యూ అధికారి కొత్తపేట పోలీసువారికి సమాచారం అందించారు. శవం పై ముదురు గోధుమ రంగు గల నిలువు చారల పొడవు చేతులు చొక్కా మరియు ముదురు సిమెంట్ రంగు ప్యాంటు ఉన్నవి. శవం సుమారు ఐదు అడుగుల రెండు అంగుళాలు పొడవు కలిగి ఉన్నది. శవము పై చర్మం ఊడిపోయి ముఖం బాగా ఉబ్బి కళ్ళు బయటకు వచ్చి ఉన్నవి. గంటి గ్రామ రెవెన్యూ అధికారి ఫిర్యాదు మేరకు కొత్తపేట ఎస్సై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఎవరికైనా ఆచూకీ తెలిసిన యెడల ఈ క్రింది నంబర్లలో సంప్రదించగలరు 9440904842,08855243333 పోలీసు అధికారి తెలియజేశారు.

## ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంకు 81 ఫిర్యాదులు



**ఒంగోలు, విశ్వం వాయిస్ :** ప్రజల నుండి వచ్చే వివిధరకాల ఫిర్యాదులను పరిష్కరించేందుకు ప్రకాశం జిల్లా ఎస్పీ ఏ.ఆర్.దామోదర్ ఆదేశాలమేరకు సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) కె. నాగేశ్వరరావు, అడిషనల్ ఎస్పీ (క్రైమ్)యస్.వి.శ్రీధర్ రావు మరియు పోలీస్ అధికారులు ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్ సిస్టమ్) కార్యక్రమం నిర్వహించారు. జిల్లాలో పలు ప్రాంతాల నుండి ప్రజలు నేరుగా వచ్చి తమ ఫిర్యాదుదారులను వ్రాతపూర్వకంగా విన్నవించుకున్నారు. పిర్యాదుదారులతో అధికారులు ముఖాముఖీగా మాట్లాడి వారి ఫిర్యాదుల గురించి సవివరంగా అడిగి తెలుసుకుని ఫిర్యాదులన్నింటిపై చట్ట ప్రకారం విచారణజరిపి, సత్వరం పరిష్కరిస్తామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో వచ్చిన ఆయా ఫిర్యాదులపై పోలీస్ అధికారులు సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులతో మాట్లాడి వెంటనే చట్ట ప్రకారం విచారణ జరిపి పిర్యాదుదారులకు త్వరితగతిన న్యాయం అందించేలా చూడాలని ఆదేశించారు. ఒంగోలు డిఎస్పీ కిషోర్ బాబు, ఒంగోలు తాలూకా ఇంచార్జి సీఐ షేక్ ఖాజావలి, ఇన్స్పెక్టర్ వెంకటేశ్వరరావు, ప్యానల్ అడ్వకేట్ బీవీ శివరామకృష్ణ, ఎస్సైలు సిబ్బంది పాల్గొన్నారు.

## సాహజ కవి పొలమూరి వెంకట్ కు 137 వ జాతీయ సతాధిక కవి సమ్మేళనం పురస్కారం

### వెంకట్ ను అభినందించిన ప్రజా సంఘాలు



**అంబాజీపేట, విశ్వంవాయిస్ న్యూస్ :** కాకినాడ పి ఆ ప్రభుత్వ కళాశాల (అటానమాస్) ఆడిటోరియంలో శ్రీ శ్రీ కళావేదిక వారి ఆధ్వర్యంలో జరిగిన 137 వ జాతీయ శతాధిక కవి సమ్మేళనం లో డా.బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అంబాజీపేట కు చెందిన సామాజిక సహజ కవి వెంకట్ పొలమూరి ఘనంగా సన్మానించడం జరిగినది. ఈ సందర్భంగా స్నేహితులు ,పుర ప్రముఖులు,అభిమానులు వెంకట్ పొలమూరి నీ అభినందనలు, శుభాకాంక్షలతో ముంచెత్తారు. ఈ కార్యక్రమంలో శ్రీ శ్రీ కళావేదిక అంతర్జాతీయ చైర్మన్ డా కత్తిమండ ప్రతాప్, నన్నయ్య యూనివర్శిటీ సహాయ ఆచార్యులు డా తరపట్ల సత్యనారాయణ ,శ్రీమతి కొల్లి రామావతి , జి.ఈశ్వరి భూషణం , శ్రీమతి భూపతి సుమశ్రీ, దనాశి ఉషారాణి , కాకినాడ జిల్లా కార్యవర్గం తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి ఖోఖో పోటీల్లో మెరిసిన కృష్ణా విద్యార్థులు

### ఇద్దరికి రజత పతకాలు



జాతీయ స్థాయి ఖోఖో పోటీల్లో కృష్ణా జిల్లాకు చెందిన ఇద్దరు విద్యార్థులు రజక పతకాలు సాధించారు. ఈ నెల 24, 25 తేదీల్లో తమిళనాడు రాష్ట్రం చెన్నైలోని సుబ్రహ్మణ్యం నాదర్ విశ్వవిద్యాలయంలో హెచ్‌సిఎల్ స్పోర్ట్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన 6వ ఎడిషన్ జాతీయ స్థాయి ఖోఖో పోటీల్లో ఆంధ్రప్రదేశ్ జట్టు తరపున ప్రాతినిధ్యం వహించిన కృష్ణా జిల్లాకు చెందిన ఇద్దరు తొమ్మిదో తరగతి విద్యార్థులు రజత పతకాలు కైవసం చేసుకున్నారు. వీరిలోపామర్రు మండలం జెమీగొల్వేపల్లిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి మంతెన అనురాగ్, గన్నవరం బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థి గంటేటి నాగ బాలాజి ఉన్నారు. పతకాలు సాధించిన విద్యార్థులకు ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి.ఉషారాణి, కృష్ణ కుమారి అభినందనలు తెలిపారు.

విశ్వం వాయిస్
తెలుగు దినపత్రికలో
వెలువడుతున్న ప్రత్యేక శీర్షికలు...
భక్తి వాయిస్
బిజినెస్ వాయిస్
సినీ వాయిస్
క్రైం వాయిస్
హెల్త్ వాయిస్
కిసాన్ వాయిస్
విద్యా వాయిస్
సక్సెస్ వాయిస్
వనిత వాయిస్
కిడ్స్ వాయిస్
తీర్పు వాయిస్

VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by KHANDAVELLI SUNIL KUMAR, H.No:3-168, Pedda Brahmamgariveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph:092460 33999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No.9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: KHANDAVELLI SUNIL KUMAR. RNI No: APTEL 2017/73603, viswamvoice@gmail.com